


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు 11


## అనధికారిక నిర్మాణ భవనంను సీజ్ చేసిన జీహెచ్ఎంసీ అధికారులు

2లో

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. సోమవారం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ కి వెళ్లే రోడ్డును ఆయన పరిశీలించారు. అంతకుముందు స్థానికులు ఆ రోడ్డుపై వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారం వేసి అపరిశుభ్రంగా చేస్తున్నారని, దీంతో అతిగా వెళ్లే వారికి, వాకింగ్ చేసే వ్యక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి సదరు ప్రాంతాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ రోడ్డుకి ఇరువైపులా హరితహారం లో భాగంగా మొక్కలు నాటినట్లుగా గుర్తుకు చేశారు. చెత్తాచెదారం వేస్తున్నారని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వాటిని ఎత్తుకెళ్లారని

మిగతా 2లో

## అక్రమ నిర్మాణాల

# కూల్చివేత

### మల్లంపేట్, గాగిల్లాపూర్‌లో నేలమట్టం



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ మల్లంపేట్ మరియు గాగిల్లాపూర్ లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను దుండిగల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. కమిషనర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మెన్ సతీష్ ఇతరత్రా సిబ్బంది బుల్డోజర్లతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. మల్లంపేట్ లో హెచ్ ఎం డి ఏ అనుమతులతో పూర్తిగా నిబంధనలను అతిక్రమిస్తూ భారీ భవనం నిర్మించారు. అదే విధంగా గాగిల్లాపూర్ లో శివారెడ్డి అనే బిల్డరు మున్సిపల్ అనుమతులతో ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా కమర్షియల్ నిర్మాణాలు నిర్మిస్తున్నట్లు పిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ వెంకటేష్ నాయక్ అక్రమ నిర్మాణాలను కూల్చాల్సిందిగా ఆదేశించగా సిబ్బంది అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు.

## కారు గుర్తుపై ఓటు గుద్ది.. సునీత గెలుపును కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దాం

- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గెలుపు తథ్యం.. మెజార్టీయే ముఖ్యం – తలసాని శ్రీనివాస్ యాదవ్
- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు బుల్డోజర్ పాలనకు తగిన గుణపాఠం అవుతుంది – హరీష్ రావు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్ ప్లేగ్రౌండ్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడుతూ రానున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మాగంటి సునితా గోపీనాథ్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు గెలువని కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఉన్న ప్రజలపై నేడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఆవేదనను కలిగిస్తుంది. కేసీఆర్ పాలనలో ఉచితంగా అందజేసిన త్రాగు నీటికి నేడు వెయిల రూపాలయ బిల్లులు కట్టాలని అలాగే హైడ్రా పేరుతో ఉన్న వారి ఇంటి జోలికి పోకుండా పేదమద్య తరగతి ప్రజలు నివసిస్తున్న ఇండ్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తున్నారు. కులమతాలకతీతంగ అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్న మంచి ఆలోచన చేసిన కేసీఆర్ ప్రతీ పండుగకు బహుమతులు అందజేస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలే నా కుటుంబం అనుకుంటు మాగంటి గోపీనాథ్ తాను స్వాతహాగా కానుకలు పంపిణీ చేసి

మిగతా 2లో




# టిటిఏ ఆధ్వర్యంలో అమెరికా వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టి టి ఏ ) ఆధ్వర్యంలో ఈ ఏడాది నవరాత్రి పర్వదినాల్లో అమెరికా వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో భారీ స్థాయిలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు విజయవంతంగా జరగడానికి (టి టి ఏ ) వ్యవస్థాపకుడు డా. పైళ్ళ మల్లారెడ్డి, అడ్వైజరీ కమిటీ చైర్ డా. విజయపాల్‌రెడ్డి, అడ్వైజరీ కమిటీ కో-చైర్ డా. మోహన్‌రెడ్డి పటలోళ్ల, అడ్వైజరీ కమిటీ సభ్యులు భరత్‌రెడ్డి మదాది, శ్రీని అనుగు, టి టి ఏ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి మల్లిపెద్ది, గత అధ్యక్షుడు వంశీరెడ్డి కంచరకుంట్ల , అన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యుల సమిష్టి కృషి కారణమని తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా అంతటా నవరాత్రుల వాతావరణంలో టిటిఏ బతుకమ్మ ఉత్సవాలు సాంస్కృతిక ఉత్సాహాన్ని రేకెత్తించాయి. న్యూయార్క్, ఇండియానాపోలిస్, షార్లెట్, న్యూజెర్సీ, అట్లాంటా, సియాటిల్, డల్లాస్, అరిజోనా, టాంపా, బోస్టన్, లాస్ ఏంజెల్స్, ఫిలడెల్ఫియా, అలబామా, మయామి, పోర్ట్‌ల్యాండ్ వంటి నగరాల్లో బతుకమ్మ పండుగను తెలంగాణ సంస్కృతికి తగిన ఉత్సాహంతో జరుపుకున్నారు. తెలుగు సమాజం నుండి వేలాది మంది మహిళలు, వారి వారి కుటుంబ సభ్యులు పాల్గొని, పూలతో అల్లిన బతుకమ్మలతో తెలంగాణ గీతాలు పాడుతూ, సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం ఈ వేడుకలకు విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ ఏడాది అలబామా రాష్ట్రం టిటిఏ కొత్త చాప్టర్‌గా ఏర్పడటం, అలాగే ఇటీవల ప్రారంభమైన మయామి చాప్టర్ ఈ సారి బతుకమ్మ ఉత్సవాల్లో చురుకుగా పాల్గొనడం విశేషమని సంస్థ ప్రకటించింది. ఈ విజయవంతమైన ఉత్సవాల సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ర% నేషనల్ బతుకమ్మ అడ్వైజర్ కవితా రెడ్డి, జనరల్ సెక్రటరీ శివారెడ్డి కొల్లా ల కృషిని టిటిఏ ప్రత్యేకంగా అభినందించింది. అలాగే మహిళా నాయకత్వ బృందం తెలంగాణ సంస్కృతిని అమెరికా నేల మీద సజీవంగా ఉంచినందుకు సంస్థ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ప్రతి రాష్ట్ర చాప్టర్‌లో నిరంతరం కృషి చేసిన స్థానిక అధ్యక్షులు, వాలంటీర్లందరికీ టిటిఏ బోర్డు కృతజ్ఞతలు తెలిపింది.

## బృందావన్ మీడోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పొనుగుపాటి శశికాంత్ రెండవ సారి ఏకగ్రీవ ఎన్నిక



వనస్థలిపురం, మేజర్‌న్యూస్: బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మీడోస్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులుగా పొనుగుపాటి శశికాంత్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 12వ తేదీ ఆదివారం సాయంత్రం సమావేశమైన కాలనీ వాసులు కాలనీకి నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మరోసారి శశికాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ ఉపాధ్యక్షులుగా జగన్‌మోహన్‌చారి, జనరల్ సెక్రటరీగా వి. వేణు, సంయుక్త కార్యదర్శిగా ఎం. రాజు, ట్రెజరర్‌గా రవితేజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా బి. అరుణ్, పి. రమేష్, కె.కిరణ్, ఎం. పుల్లారెడ్డి, ఎం. రఘుమారెడ్డి, ఆర్. సురేష్, ఎస్. రమణలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శశికాంత్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం కాలనీ వర్గ సభ్యుల సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, కాలనీ వాసుల సౌకర్యార్థం కాలనీకి కావాల్సిన అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించుకోవడం కోసం కాలనీ వాసుల అండదండలతో కాలనీ కార్యవర్గ సభ్యులమంతా ఐక్యమత్యంతో ముందుకు సాగుతామన్నారు.

# కారు గుర్తుపై ఓటు గుద్ది.. సునీత గెలుపును కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దాం

**మొదటి పేజీ తరువాయి :**

అక్కాచెల్లెళ్ళు మనస్సులో చదరని ముద్ర వేసుకున్నారు. ఆయన అకాల మరణం మనందరికి తీరని లోటు మాగంటి గోపీనాథ్ కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అలాగే మీ బాధ్యతగా ఆయన సతీమణి మాగంటి సునీతా గోపీనాథ్‌ను గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా అందజేయడంలో మీ పాత్ర కీలకం అందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది. ఈ విషయంపై బాకీ కార్డు రూపంలో సిద్ధం చేసిన కార్డును ప్రతి ఇంటికి చేరవేసి జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు.

**హరీష్ రావు మాట్లాడుతూ** ... ఇక్కడ జరుగుతున్నవి కేవలం జూబ్లీహిల్స్ ఎన్నికలే కాదు 22 నెలల కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి జరుగుతున్న ఎన్నికలు. ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి బీఆర్‌ఎస్ అమలు పరిచిన సంక్షేమ పథకాలను సైతం కొనసాగించలేకపోవడంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బస్తీ దావకానలో ఉచితంగా 130 టెస్టుల సౌకర్యం, షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ లాంటి సంక్షేమ పథకాలు అమలు పరిచి తెలంగాణను ప్రపంచ పఠంలో అగ్రస్థానంలో నిలబెట్టిన నాయకుడు కేసీఆర్. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఎక్కడా కనిపించడంలేదు. మాయ మాటలు చెప్పి అధికారం చెలాయిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇక మీదటైనా ప్రజలకు మంచి జరగాలంటే జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుతో అది సాధ్యపడుతుందని పేర్కొంటు సునీతను అత్యంత మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. **తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ** ... పేరుకు జూబ్లీహిల్స్ అయినా నియోజకవర్గంలో నివస్తిస్తున్న అధిక శాతం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడు పాటుపడిన నాయకులు మాగంటి గోపీనాథ్. ప్రజల నీటి కష్టాలు తీర్చడానికి రిజర్వాయర్ నిర్మాణం, ప్లేగ్రౌండ్ అభివృద్ధి, డబుల్ బెడ్ రూముల నిర్మాణం అలాగే ప్రతి డివిజన్‌లోని బస్తీలు, కాలనీలు నేడు ఇంత అభివృద్ధి చెందాయంటే ముఖ్యకారణం బీఆర్‌ఎస్ ప్రభుత్వం మీ నాయకుడు మాగంటి గోపీనాథ్. ఆయన ఆశయాలు నెరవేరలన్నా, బుల్డోజర్ పాలన అంతమై ప్రజలకు మంచి జరగాలన్నా జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు అనివార్యం. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంతానికి ఈ విజయం గుణపాఠం అవుతుందని విజ్ఞప్తి చేశారు. సునిత మాట్లాడుతుండగా సభాప్రాంగణం మాగంటి గోపీనాథ్ అమర్‌రహే నినాదాలు మారుమ్రోగడంతో ఆమె కంటతడి పెట్టి జనం అంటే మాగంటి గోపీనాథ్ ఆయన అంటే ప్రజలు ఈ విషయం మా కుటుంబం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటుందని ఆయన సతీమణి సునిత, కుమార్తెలు అక్షర, దిశర కుమారుడు వాత్సల్య ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ సతీమణి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్, మాజీ మంత్రులు, పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనధికారిక నిర్మాణ భవనంను

# సీజ్ చేసిన జీహెచ్‌ఎంసీ అధికారులు




చార్మినార్, మేజర్ న్యూస్: పాతబస్తీలో అనధికారికంగా నిర్మాణమవుతున్న భవన నిర్మాణాలపై జీహెచ్ ఎంసీ అధికార్లు నజర్ పెట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్ పాతబస్తీలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్ 9 పరిధిలో వచ్చే దేవాన్ దేవ్డిలో అనధికార నిర్మాణమవుతున్న ఇంటి నెం 22-7-716 భవనంకు అధికార్లు సీల్ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ అధికార్లు చట్టవిరుద్ద అనధికార నిర్మాణాలను సహించేది లేదని స్పష్టంచేశారు.

## సిపిఎం పార్టీలో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు

యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): యాచారం మండల కేంద్రం లోని ధర్మన్న గూడ గ్రామ బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు సోమవారం సీపీఎం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీం పట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఆధ్వర్యంలో ధర్మన్న గూడ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కార్యకర్తలకు సిపిఎం కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ... తిరిగి తమ గూటికే చేరుకున్నాం అని, తమ మాతృ సంస్థ సిపిఎంనే అని గుర్తు చేసుకున్నారు, మళ్ళి పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జె ఆనంద్, ఎం మధు, ఎం నర్సింహ, అర్రే నర్సింహ, ఎం యాదయ్య, నీళ్ల నర్సింహ సిపిఎం కండువాలు ధరించి పార్టీలో చేరారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ... నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ తమదని, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని, నేటికీ విద్య, వైద్యం, సంక్షేమంలో వెనుకబడే ఉన్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పేద ప్రజల బతుకులు అక్కడే ఎందుకున్నాయో ప్రతి ఒక్కరు ఆలోచించే సమయం ఆసన్నమైందని, ప్రజలు గమనించాలి అని అన్నారు.

# స్వరాలాపన



స్వరాలాపన సినీ పాటల విభావరిలో సంగీత గురువు తాడేపల్లి సాయి ప్రసాద్ టీమ్ పాడిన పాటలు మధురంగా సాగాయి. ఉదయం 9 గంటల లకు ప్రారంభమై 12 గంటలపాటు నిర్విరామంగా ఈ పాటల విభావరి జరిగింది. జీవీ రామయ్య పి.నాగరాజు సుదర్శన్ బాబు మహీధర్ ఉమాదేవి- పాటలను ఆలపించారు. **:ముషీరాబాద్‌మేజర్ న్యూస్**



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మైనారిటీ విద్యా అభివృద్ధి, యువతకు అవకాశాల విస్తరణ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనారిటీ విద్యార్థుల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇద్దరూ చర్చించారు. **జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్**



ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి గా నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఆరోగ్య రెడ్డి సోమవారం నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**మొదటి పేజీ తరువాయి :**స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే జీహెచ్‌ఎంసి అధికారులకు ఫోన్ చేసి ఇక్కడ ఎవరు పెద్ద పదార్థాలు వేయకుండా చూడాలని, నిత్యం పరిశీలించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, పార్టీ నాయకులు జగదీష్ యాదవ్, రఘువీర్ రెడ్డి, యాదగిరి నేత, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్‌లో ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం

## రోగుల అవగాహన ప్రేరణ కార్యక్రమం ద్వారా ఆర్థరైటిస్‌పై చైతన్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం 2025 సందర్భంగా మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రత్యేక రోగుల అవగాహన %డ% ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం యొక్క గ్లోబల్ థీమ్ రుమటిక్ మస్కులోస్కెలటల్ వ్యాధులతో జీవిస్తున్న వారికి తమ లక్ష్యాలు, ఆశలు, కలలను సాకారం చేసుకునే ధైర్యం, మార్గదర్శకత ఇవ్వడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది ఆర్థరైటిస్ రోగులు, వైద్య నిపుణులు, వెల్‌నెస్ స్పెషలిస్టులు పాల్గొని అవగాహన, ప్రేరణ, ఆరోగ్యకర జీవన విధానం గురించి చర్చించారు. సరైన చికిత్స, వ్యాయామం, ఆహారపు అలవాట్లు, మానసిక ఉత్సాహం ద్వారా బాధలేని, సార్థకమైన జీవితం సాధ్యమని ఈ కార్యక్రమం ద్వారా హాస్పిటల్ తెలియజేసింది. హాస్పిటల్ రుమటాలజిస్టు డా. సౌమ్య ఆర్థరైటిస్ కారణాలు, లక్షణాలు, నివారణ, తాజా చికిత్సా పద్ధతులపై మాట్లాడారు. హాస్పిటల్ ఫిజియోథెరపీ బృందం రోగులు రోజూ సురక్షితంగా చేయగల సులభమైన వ్యాయామాలను ప్రదర్శించింది, ఇవి కీళ్ల కదలికను మెరుగుపరుస్తాయి గట్టిదనాన్ని తగ్గిస్తాయన్నారు. పోషకాహార సూచనలు: హాస్పిటల్ న్యూట్రిషనిస్ట్ సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో పాటించాల్సిన మార్గాలను వివరించారు, ఇవి కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, వాపు నియంత్రణలో సహాయపడతాయి. రోగుల అనుభవాలు: ప్రేరణాత్మక రోగులు తమ స్వీయ అనుభవాలు, కోలుకునే ప్రయాణం, ఆర్థరైటిస్‌తో ఉన్నప్పటికీ ఎలా "తమ కలలను సాకారం చేసుకుంటున్నారు" అనే అంశాలను పంచుకున్నారు. సమాజ ఆరోగ్యం పట్ల తన అంకితభావాన్ని చాటుతూ, హాస్పిటల్ కన్సల్టేషన్లపై 50% డిస్కౌంట్, అలాగే ఆర్థరైటిస్‌కు సంబంధించిన ఇన్-హౌస్ ల్యాబ్ టెస్టులపై 50% రాయితీ అందించింది. డా. సౌమ్య మాట్లాడుతూ , "ఆర్థరైటిస్ మీ కలల ముగింపు కాదు. సరైన చికిత్స, క్రమమైన వ్యాయామం, సానుకూల ఆలోచనతో రోగులు ఆరోగ్య వంతమైన, స్వతంత్ర, సంతోషకరమైన జీవితాన్ని గడపగలరు. మా లక్ష్యం వారికి ఆ ధైర్యం, మార్గదర్శకత ఇవ్వడం" అన్నారు. మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర ఆరోగ్య సంరక్షణ, సామా జిక బాధ్యత, రోగుల శ్రేయస్సుపై తన కట్టుబాటును మరొక్కసారి వ్యక్తం చేసింది.

# నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ :సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ. 3,00,000 సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 7 చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దె నరసింహ, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాలకృష్ణ, నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్



కొంపల్లి మేజర్ న్యూస్ : జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఈ రెండు మహిమాన్విత స్థానాలు కలిసిన ఏకైక క్షేత్రం శ్రీశైలం అని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని కార్పొరేటర్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ దేవదేవుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోహన్ శర్మ, మన్నే వెంకటేష్ యాదవ్, డిజె సాయికుమార్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి అర్చకులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ఎన్ఎఫ్ఓ అలర్ట్ ఎస్‌యూడీ లైఫ్ - నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్టార్ యూనియన్ డాయి-ఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యూడీ లైఫ్) సంస్థ, "ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్" అనే కొత్త యూనిట్‌లింక్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ను అనుసరిస్తూ, మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలలో పెట్టుబడులు పెట్టే విధంగా రూపొందించబడింది. ఫండ్ ముఖ్యాంశాలు: ఈ ఇండెక్స్‌లో భారతదేశంలోని అతి పెద్ద, అత్యంత లిక్విడ్ కంపెనీలలోంచి ఎంపికైన టాప్ 50 స్టాక్స్ ఉంటాయి. స్టాక్స్ ఎంపిక ఆల్ఫా స్కోర్ ఆధారంగా జరుగుతుంది %-% అంటే మార్కెట్ రిస్క్‌ను సర్దుబాటు చేసిన తర్వాత కూడా అదనపు రాబడులు అందించే సామర్థ్యం ఉన్న కంపెనీలు మాత్రమే ఈ జాబితాలో ఉంటాయి. ప్రతి స్టాక్‌కు ఇండెక్స్ వెయిటేజ్ దాని ఆల్ఫా స్కోర్ ప్రకారం నిర్ణయించబడుతుంది, తద్వారా పరిమాణాత్మక విశ్లేషణ ఆధారంగా సమతుల్య పోర్ట్‌ఫోలియో ఏర్పడుతుంది. సీఐఓ, ఎస్‌యూడీ లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ప్రాశాంత్ శర్మ మాట్లాడుతూ ఈ ఫండ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఈక్విటీల్లో మరింత ఆలోచనాత్మక పెట్టుబడి అవకాశాన్ని అందిస్తున్నాం. మార్కెట్ పరిమాణం కంటే, నిరంతరంగా మెరుగైన రాబడులు ఇచ్చిన కంపెనీల పనితీరుపై దృష్టి సారించడం దీని లక్ష్యం. పద్ధతిగా పెట్టుబడి పెట్టడం, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ం ఇదే ఈ ఫండ్ సూత్రం అని తెలిపారు. యూఎల్ఐపీ ఛార్జీలపై 0% జీఎస్టీ మినహాయింపు కారణంగా పాలసీదారులు ఇప్పుడు మరింత లాభదాయకమైన పెట్టుబడి అవకాశాలను పొందగలరు," అని చెప్పారు.

# పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన నేపథ్య గాయని గాయత్రీ వేదాంతం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారా హిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్ లో ఏర్పాటైన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ సినీ నేపథ్య గాయని గాయత్రీ వేదాంతం సోమ వారం నాడు సాయం త్రం ప్రారం భించారు. "విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రో త్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియో గదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని గాయత్రీ వేదాంతం కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో ప్రత్యేక కలెక్షన్స్ వేదికగా పటా న్ పటోలా, బంధనీ, బనారసీ, కాశ్మీరి, మహేశ్వరీ, కంచిపురం, గద్వాల్, లక్నోవీ, అజ్రక్ చీరలు, సూట్లు, కుర్తీలు, డ్రస్ మెటీరియల్, బెడ్‌షీట్లు, ఆభరణాలు అందుబాటులో ఉంచామని వివరించారు. నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని ఆయన తెలిపారు.

# శంకర్‌గౌడ్‌ను కలిసిన గౌడ, శెట్టిబలిజ సోదరులు





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో శెట్టిబలి, గౌడ సంఘం సోదరులు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా, హిమాయత్‌నగర్ ఎల్ఎసి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వంశీ ప్రసాద్‌గౌడ్, యాంద్ర సింహాద్రి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహించే కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఈసారి కూడా మరింత వైభవంగా జరపాలని సంకల్పించామని, అందులో భాగంగా నేమూరి శంకర్‌గౌడ్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. శంకర్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ, శెట్టిబలిజ సంఘం సభ్యుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేస్తూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు మన సమాజ సంబంధాలను మరింత బలపరుస్తాయని, మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని శంకర్‌గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యాంద్ర సింహాద్రి, జనరల్ సెక్రటరీ గూడాల సూర్యప్రకాశ్ ఉపాధ్యక్షులు వంశీ ప్రసాద్ గౌడ్, వేణు గోపాల కృష్ణ, చప్పడి శ్రీనివాస్, హరికృష్ణ, నాగులు గౌడ్, నానాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో విశేష పూజలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో ఎంతో మహిమా నిత్యమైన రోజు ఆరుద్ర నక్షత్రం సోమవారం కలిసి వచ్చింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి పవన్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలతో, పంచామృతాలు, అన్న ప్రసాదం, పుష్పాలతో విశేష పూజలు నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి స్వామివారి విశేష పూజలో ఆలయ ధర్మకర్త కె రాజేశ్వర్, కె భద్రయ్య, సీనియర్ నాయకులు జర్నలిస్టు ముక్క దేవేందర్ గుప్తా, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ హారిక దంపతులు, శ్రీనివాసరావు సీత దంపతులు, భక్తులు మహిళలు పాల్గొని అభిషేక పూజలు చేశారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA.**

O.S.No. 665 Of 2025

Between:

1. Lingala Vedavathi, W/o. Late L Seetha Ramulu, Aged about 60 years, Occ: Housewife, R/o.H.No.3-11-81/1/A, Gakhale Nagar, Ramanthapur, Amberpet, Hyderabad, TS - 500 013. 2. Bojja Hymavathi Devi, W/o. Late Bojja Damodar, D/o. Late L Seetha Ramulu, Aged about 51 years, Occ: Govt. Employee, R/o. H.No.17-1-469/A/3, Adarsha Nagar, Saidabad, Hyderabad - 500 059. 3. Satheli Ramadevi, W/o. S. Jagadiswar Raj, D/o. Late L Seetha Ramulu, Aged about 49 years, Occ: Housewife, R/o. H.No.10-6-22, Brundavan Colony, Road No.15, Lingojiguda, Saroornagar, R.R. District - 500 035. ... Plaintiffs

And

1.The Tahsildar, Uppal Mandal, MedchalMalkajgiri District.
2. All concerned. ...Defendants

To
All Concerned ... Defendants

NOTICE

Whereas the Plaintiffsabove named have instituted asuit for Declaration to declare them as Legal Heirs of deceased Late Lingala Seetha Ramulu @ L.Seetharamaiahin respect of the suit schedule A and B Properties and if you have any claim or objection in the suit filed by the Plaintiffs, you are hereby summoned to appear in this court in person orby a pleader duly instructed and able to answer all material questions relating to the suiton the 24thday of October, 2025, at 10-30 a.m. to answer the claim.

Take notice that in default of your appearancethe suit will be heard and determined in your absence on merits.

//BY ORDER OF THE COURT//

**K.VINOD KUMAR GOUD, A.SUDHAKAR, S.SOWMYA,**
ADVOCATES,
H.No.3-1-376, SBH Venture -III,
L.B.Nagar, R.R.District - 500 074.
Ph: 86391 46574.
ADVOCATE FOR PLAINTIFFS.

సూర్య
www.suryaa.com
మంగళవారం
14 అక్టోబర్ 2025

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## ఘనంగా యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం

## యువత శక్తితో కాంగ్రెస్ విజయాన్ని ఖాయం చేసేందుకు సన్నాహాలు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించిన యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం సోమవారం ఘనంగా జరిగింది. సమావేశం యూసఫ్ గూడా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడింది. ఇందులో జిల్లా, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయి యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశంలో, రాబోయే ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కావలసిన వ్యూహాలు, కార్యక్రమాల సమన్వయం, ప్రజారంగంలో పార్టీ ప్రచారం వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. సభలో ముఖ్యంగా ఇంటింటి ప్రచారం, సోషల్ మీడియా ప్రచారం, బూత్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం వంటి వ్యూహాలు పట్ల దృష్టి పెట్టాలని నిర్ణయించబడింది. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్, ఈ సమావేశానికి ప్రధాన అతిథిగా హాజరై యువత పాత్ర, వారి శక్తి, సమాజంలో మార్పు తీసుకురావడంలో కాంగ్రెస్ యూత్ బలమైన స్థంభం అని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ మాట్లాడుతూ యువత ముందుకు వస్తే మార్పు తప్పదు. జూబ్లీహిల్స్‌లో ప్రజల ఆశయాలను నెరవేర్చే సమయమిది. మనం ఐక్యంగా పనిచేస్తే కాంగ్రెస్ జెండా మళ్లీ ఎగురుతుందని అన్నారు. సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రస్థాయి మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఖైరతాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు యూత్ నేతలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. సభ ముగిసిన తర్వాత, నాయకులు యువతకు అవకాశాలను అందించడం, కార్యక్రమాల్లో ఉత్సాహాన్ని పెంపొందించడం, ప్రజల సమస్యలను సమగ్రంగా పరిష్కరించడం వంటి అంశాలపై సక్రమంగా పథకాలు రూపొంది ంచడానికి సమావేశం కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ సన్నాహక సమావేశం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ యువ శక్తిని ప్రధాన ఆయుధంగా వినియోగించడానికి కీలకమైన మైలురాయిగా నిలిచింది.

## తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏఐటీయుసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షు లుగా యం.యస్ .మూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి.వేణు కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి.ఇందిరా శ్రీలక్ష్మి, ఉప ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసాచారి, ఎస్. శివానంద్, ఉపాధ్యక్షులుగా పి.నర్సయ్య, పి.స్వాతి, అమృత్‌రావు, కవిత, వెంకటరావు, కార్యదర్శులుగా యం.మధుసూదన్ రెడ్డి, పి.సరస్వతి, ఆర్.జగన్ మోహన్ రావు, పి.రామారావు, పి.కిషన్, కోశాధికారిగా కె. సుశీలను మరో 124 మంది కార్యవర్గ సభ్యులుగా రాష్ట్ర 5వ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో సోమవారం జరిగిన ప్రతినిధుల సభలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జుల్కై 2023 నుండి అమలుకావాల్సిన వేతన సవరణను 44శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, ఐదు విడతల కరువు భత్యం విడుదల చేయాలని, పూర్వపు పెన్షన్ విధానాన్ని పునఃరుద్దరించాలని, 317 జి.ఓ. ద్వారా ఇప్పటికీ న్యాయం జరుగని ఉద్యోగులందరినీ తక్షణం ఆదుకోవాలని, వైద్య విధాన పరిషత్‌ను రద్దుపరిచి ఆ స్థానంలో సెకండరీ హెల్త్ సర్వీసెస్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, తద్వారా ఉద్యోగుల ట్రెజరీ ద్వారా వేతనాలు పొందేందుకు వీలు కల్గుతుందని, అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించాలని, వైద్య ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందజేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ బెనిఫిట్స్ తక్షణం చెల్లించాలని, ఇయస్ఐ రంగంలో ఉద్యోగులకు 126 జి.ఓ. సవరించి అమలు చేయాలని, ఇన్ సర్వీస్ ఉద్యోగులకు ల్యాబ్, ఎక్స్‌రే, ఇ.సి.జి, శిక్షణను పునఃప్రారంభించాలని, టివివిపిలో క్యాడర్ స్ట్రెంథ్ సవరించేందుకై ఏర్పాటైన అడ్మినిస్ట్రేటీవ్ స్టాఫ్ కాలేజీ నివేదికను సవరించాలన్న పలు తీర్మానాలను చేసింది.వైద్య రంగంలోని వివిధ సమస్యల పరిష్కారం కొరకై వచ్చే నవంబర్ 7న “డిమాండ్స్ డే” గా పాటించి, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వైద్య సంస్థల ఎదుట “నిరసన ప్రదర్శనలు” జరపాలని మహాసభ నిర్ణయించింది.

# మీకు సేవ చేసుకునే భాగ్యం మీరే కల్పించారు

## 10.50 లక్షల రూపాయల వ్యయంతో పూర్తయిన సీసీ రోడ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్ కాలనీలో, మణిదేవర నివాస్ సమీపంలో పూర్తి అయిన సీసీ రోడ్డు ను కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. గత కొంతకాలంగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు భరోసా కల్పించే విధంగా స్థానిక కార్పొరేటర్ ఆ ప్రాంతానికి నూతన సీసీ రోడ్ అంచనా వేయించి, ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో 10.50 లక్షల రూపాయల వ్యయంతో పనులను మంజూరు చేయించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మీరు వేసిన ఒక్క ఓటు ద్వారానే నేను పని చేసే అవకాశం పొందాను. మీరు చెల్లిస్తున్న పన్నులతోనే ఈ అభివృద్ధి సాధ్యమవుతోంది. ప్రజలతో కలిసి ప్రతి సమస్యను పరిష్కరించడం నాకు ఆనందంగా ఉందనీ పేర్కొన్నారు.అలాగే, కాలనీలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి రోడ్లపై చెత్త వేయకూడదని, కాలనీ పరిశుభ్రత కోసం అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, (మణిదేవర నివాస్)సభ్యులు మాధవరాం కిరణ్ కుమార్, వెంకట సురేష్, ఈశ్వర్ రెడ్డి, పోశెట్టి, సోమశేఖర్, రామకృష్ణ, శ్రీకాంత్, చౌదరి, చంద్రమౌళి, అలాగే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18న రాష్ట్ర బంద్‌లో బీసీల ఉద్యమ సెగ చూపిస్తాం

### బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన బీసీ జేఏసీ నేతలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 18న 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు జరిగే రాష్ట్ర బంద్ లో బీసీల ఉద్యమ సెగ చూపిస్తామని బిసి జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గన్ పార్క్ వద్ద బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ నారాగోని, కో చైర్మన్ రాజారామ్ యాదవ్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ తదితరులు ఇతర బీసీ నేతలతో కలిసి రాష్ట్ర బంద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీల ఆత్మగౌరవం వంచనకు గురైందని ఆవేదన చెందారు. తమ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్రలు అగ్రకులాలు చేస్తున్నాయని కన్నెర్ర చేశారు. సాధించిన తెలంగాణలో 1100 మంది బీసీ బిడ్డలు అమరులైతే పెత్తనం చేస్తున్నది అగ్రకులాలని ఆగ్రహించారు. సాధించిన తెలంగాణలో మెజారిటీ జనాభా ఉన్న బీసీలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావలసి ఉన్నదని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం సబబు కాదని ఈ సందర్భంగా తెలిపారు. చరిత్రలో జరగని బంద్ ను ఈనెల 18న చూపిస్తామని అన్నారు. ఈ బంద్ కు విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు సహకరించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాలు ఆగవని అన్నారు. తెలంగాణలోని యావత్ బీసీ సమాజం ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు, వివిధ బీసీ కుల సంఘాల నేతలు, మహిళా నేతలు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత

### పల్స్ పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలి

### సమాజిక కార్యకర్త చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపోలియో రహిత సమాజ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందుకోసం ప్రతి ఒక్కరు అర్హులైన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేయించాలని సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అద్యక్షులు చేపూరి శంకర్ కోరారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ మాట్లాడు తూ పోలియో వంటి వ్యాధి పూర్తిగా నిర్మూలన చెందాలంటే ప్రతి ఒక్క తల్లితండ్రి బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు చేపూరి సునీత, వైద్య సిబ్బంది నాగమణి, నర్సులు సాయిప్రియ, రజిత, విధ్యార్దులు ప్రియ, రేఖ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ మధుసూదనాచారికి కౌలె జగన్నాథం శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ మొట్ట మొదటి స్పీకర్ మధుసూదనాచారి పుట్టిన రోజును పురస్కరించుకొని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం శుభాకాంక్షలు తెలిపారు. మధుసూదనాచారిని వారి నివాసంలో విశ్వకర్మ నాయకులతో కలిసి జగన్నాదం పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పూసల బ్రహ్మాచారి, విశ్వనాధుల రమేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) బాంబే సహకారంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ %–%టెక్ ఫెస్ట్, ఐఐటీ బాంబే యొక్క ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. గీతంలోని ఈఈసీఈ విభాగంతో పాటు జీ–ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహించిన ఈ టెక్ ఫెస్ట్ జోనల్స్ పోటీలు విద్యార్థుల లో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే సమయంలో వారి నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందించారు. హైదరాబాదు ఎడిషన్ లో నాలుగు ప్రధాన పోటీలు జరగ్గా, ఈ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

కోడ్ కోడ్: ఆన్ లైన్ కోడింగ్ ఛాలెంజ్ (తొమ్మిదో తరగతి నుంచి ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థుల వరకు)మెష్ మెరైజ్: లైన్ ఫాలోవర్ రోబోటిక్స్ ఛాలెంజ్ కోజ్మో క్లెంచ్: పిక్ అండ్ ప్లేస్ మాన్యువల్ నియంత్రించే కంట్రోల్డ్ బాట్ పోటీ టీఎఫ్ వో (టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్): పాఠశాల విద్యార్థుల కోసం టెక్నికల్ క్విజ్ (8–10 తరగతులు)గీతంలోని ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది సమన్వయంలో దాదాపు 400 మందికి పైగా ఔత్సాహిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు అసాధారణమైన సృజనాత్మకత, బృంద కృషి, ఆవిష్కరణలను ప్రదర్శించి విజయవంతంగా ముగిశాయి. ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం.గౌరీశంకర్, ఎ.వేణురెడ్డి తదితరులు అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించి, విజయవంతం చేయడానికి కృషి చేశారు.

## మొహమ్మద్ అల్వాన్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: హారిజన్ క్రికెట్ అకాడమీ బాక్స్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలు నిర్వంహించారు. వైట్ టీంపై ఘన విజయం సాధించిన పింక్ టీం. అద్భుత బౌలింగ్ ప్రదర్శన కనబర్చి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న మొహమ్మద్ అల్వాన్ తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్ 4వ తరగతి విద్యార్థి. తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపండి...నిధులు ఇస్తా : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ సాయికృష్ణ ఫేజ్ 2 కాలనీ సభ్యులు, డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, బీజేపీ నేత ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరు తూ వినతిపత్రం సమర్పించారు. తమ కాల నీలో పలు పెండింగ్ పనులు వారి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లా డుతూ తన ఎంపీ కోటా నుంచి డ్రైనేజీ పనులకు నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నేరేడ్ మెట్ డివిజన్ లో ఎలాంటి పనులు ఉన్నా ఎంపీ నిధుల నుండి మాగ్జిమమ్ ఎన్ని వీలైతే అన్ని కేటాయిస్తానని , ప్రతిపాదనలు ఇవ్వాలని కార్పోరేటర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్య క్షుడు వరప్రసాద్,సురేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, జి బి సింగ్, గోపీ కృష్ణ, శ్రీనాథ్, అభిషేక్,శివ కుమార్ శ్యామ్, దినేష్, అకారం సాయి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తాం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హైదరాబాద్ బాగ్ లింగంపల్లి షోయబ్ ఆడిటోరియం లో సోమవారం తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ మరియు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు సుద్దమళ్ళ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ ఉద్యమ సంఘాల,ఉద్యమ జేఏసీల,పార్టీల నేతలు, ప్రతినిధులు పాల్గొనారు.ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని నేపథ్యంలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు నుండి ఉమ్మడి అభ్యర్థులను నిలబెట్టి అధికార కాంగ్రెస్ పార్టీ కి తగిన విధంగా బుద్ధి చెప్తామంటూ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించకుండా కేసీఆర్ ప్రభుత్వం దశాబ్ద కాలం అణిచివేతకు పాల్పడ్డారని, నేడు ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా రెండు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ఉద్యమకారులను మభ్య పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటివరకు కనీసం ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ కూడా ప్రకటించకపోవడం విచారకరం అన్నారు. అందుకే వచ్చే జూబ్లీహిల్స్



ఉపఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి ఉద్యమకారుల సత్తా చాటే ప్రయత్నం చేస్తామని అంటూ వక్తలు ప్రకటించారు.ఈ సమాలోచన సదస్సు లో తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్,మోహన్ బైరాగి, అంసోల్ లక్ష్మణ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, ప్రజ్యోత్ కుమార్, సుజి, లావణ్య,జానకి రెడ్డి, సుచరిత,1969 ఉద్యమకారులు బోయపల్లి రంగారెడ్డి శంకర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మహిత సాహితి శ్రీత్యాగరాయ గానసభ సంయుక్త అధ్వర్యంలో శ్రీమతి సత్యవతి దినవహి గారు రచించిన సంక్షిప్త రామయణము మరియు సుందరాకాండము సప్తపదుల సంపుటి ఆవిష్కరణ ఆదివారం ఉదయం పది గంతలకు గుండవరపు హనుమంతరావు వేద్దిక , త్యాగరాఅగానసభ ప్రాంగణంలో ఎంతో ఆత్మీయంగా జరిగింది. సప్తపది సృజన కర్త శ్రీ సుధామ అధ్యక్షతన ప్రముఖ కథా , రచయిత విమర్శకులు, కవి శ్రీ విహారి గారు ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా పుస్తకాన్ని ఆవిష్కరించి సాహిత్య విలువల గురించి చక్కని విషయాలు ప్రస్తావించారు. శ్రీమతి సుందరీ నాగమణి పుస్తకాన్ని జన రంజకంగా సమీక్షించారు. రచయిత్రి తన సాహితీ ప్రస్థానాన్ని క్లుప్తంగా వివరించారు. మహితసాహితి అధ్యక్షురాలు శ్రీపాద స్వాతి, కార్యదర్శి శిష్టా మాధవి కర్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్ష్యులు సప్త పదుల ఉద్భవం గురించి వేగంగా విస్తరిస్తూ పుస్తకాలు పుస్తకాలుగా వ్యాప్తి చెందడం గురించి చెప్పారు.మహిత సాహితి ఎలాటి ధనాపేక్ష లేకుండా సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహితి సేవ చేస్తోంది.ఆసక్తి కరంగా సాగిన కార్యక్రమం మాధవి గారి వందన సపర్పణతో ముగిసింది.

## శాశ్వత పరిష్కారం చూపండి : ఆకుల సతీష్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుచిత్ర నుండి షాపూర్ నగర్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఫాక్ సాగర్ నాలాపై కేవలం 10 అడుగుల రోడ్ మాత్రమే ఉండటం వల్ల ప్రతిరోజూ వందలాది వాహన దారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యపై పలుమార్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదని ఆకుల సతీష్ పేర్కొన్నారు. సోమవారం పులి బలరాం, ఆకుల సతీష్ నాయకత్వంలో స్థానిక ప్రజలతో కలిసి కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహకి ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజలు దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారు. తన సొంత గ్రామంలోని రోడ్డు విస్తరణ పనుల వల్ల భూములు కోల్పోయిన ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం కూడా ఇవ్వలేని చేతగాని ఎమ్మెల్యే ఇప్పుడు బ్రిడ్జ్ పనులు చేయకుండానే సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే ఎస్ఆర్డీపీ, జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.పార్క్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ కాలనీలో పార్క్ స్థలాన్ని ఎమ్మెల్యే బంధువులు ఆక్రమించినట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి ఆ స్థలాన్ని రక్షించి, కాంపౌండ్ వాల్ నిర్మించి బోర్డు ఏర్పాటు చేశారన్నారు. అయితే ఇప్పటివరకు పార్క్ శుభ్రత, పచ్చదనం, బెంచీలు, పిల్లల ఆట స్థల అభివృద్ధి వంటి పనులు చేపట్టకపోవడంపై పులి బలరాం, ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్‌ను ప్రశ్నించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వారం రోజుల్లో పార్క్‌ను పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, జగదీష్ గుప్తా, దయాకర్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్‌కు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 30 సంవత్సరాలుగా సమాజసేవతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు, పాతబస్తీ ఛత్రినాక ఉప్పుగూడా నివాసి కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ కు మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాలు , అంతర్జాతీయ అహింసా దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును ఎంపిక చేసామని సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బత్తుల హేమంత్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.
గత 25 సంవత్సరాలుగా నగరపాలక సంస్థ , ప్రభుత్వ నిధులతో పాతబస్తీ సంక్షేమ అభివృద్ధికై రోడ్లు వేయడం, వీధిదీపాయలు అమర్పించడం, డ్రైనేజ్ పైపులను సరిగా చేసి కొత్త పైపులను వేయించడం, స్మశాన వాటికలో మంచినీళ్ల సౌకర్యం నల్లాల అభివృద్ధి నిర్మించడం, స్మశాన వాటికలో అన్ని సౌకర్యాలు ఉండేటట్టు చేయడం ద్వారా ఈ కృషిని గుర్తించి ఎన్నో పురస్కారాలు పొందారని అన్నారు. మదర్ తెరిసా స్మాల్ అవార్డు, గ్లోబల్ శాంతి పురస్కారం, జాతీయ ఐక్యత పురస్కాలు, జాతీయ సమైక్యత పురస్కాలను అలా ఎన్నో అందుకొని, అందరిని కలుపుకొని సమాజాభివృద్ధికై కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు ను ప్రకటించడం జరిగిందని సహకార్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 14వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు అబిడ్స్ లోని లో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగే ముగింపు ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర మొదటి శాసన సభాపతి మరియు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు మధుసూదన చారి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అడ్జస్ట్రేషన్ ట్రిబ్యునల్ కోర్ట్ చైర్మన్ న్యాయమూర్తి జస్టిస్ వామనరావు, మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాలచారి,తెలుగు సినీ హాస్యనటుడు, డాక్టర్ బాలిరెడ్డి పృథ్వీరాజ్, బీసీ సంఘం జాతీయ నాయకుడు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

# 23న బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఛలో రాజ్ భవన్

● రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న గవర్నర్ ● వేలాదిమందితో రాజ్ భవన్ ముట్టడిస్తాం

● బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుపడుతున్న కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర గవర్నర్ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 23 న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలందరూ ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సోమవారం హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచాల మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి ఉంటే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు.రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహించాల్సిన గవర్నర్ అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయని, బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నరును కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ అనడం సిగ్గుచేటన్నారు.బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదెవరో...బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నదెవరో ఈనెల 23 న తెలుస్తుందన్నారు. ఇకనైనా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు డ్రామాలు ఆపి బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు.అన్ని రాజకీయ పార్టీలలోని బీసీ నాయకులు, బీసీ సంఘాలు మరియు బీసీ కుల సంఘాల నాయకులు ప్రతీ ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోటూరి రవీందర్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, నాయకులు దేవర శివ, ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్, రేనట్ల మల్లేష్, అస్కని రమేష్, యశ్వంత్ గౌడ్, నరేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలు, గర్భిణులు ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం తీసుకోవాలి: సిడిపిఓ రేణుక

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బాలింతలు గర్భిణీలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్య పరిరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని హయత్ నగర్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేణుక సూచించారు. హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ 1,2, నందనవనం 1,2,3 సెక్టార్ లెవెల్ లో సోమవారం 'పో షణ మాసోత్సవం' నిర్వహించారు. ఈ కార్య క్రమానికి హాజరై ఆమె మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలింతలు, గర్భిణులు, కౌమార బాలికలకు ఉచితంగా పౌష్టికాహా రాన్ని అందిస్తున్నామని ఆమె వివరించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. పౌష్టికా హారం లోపం కారణంగా పుట్టబోయే శిశు వులు అనారోగ్యం బారిన పడతారని చెప్పారు. బాలింతలు, గర్భిణులు వైద్యుల సలహాలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. స్థానిక బస్తీ దవాఖా నలు, ప్రభుత్వ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు కూడా ఇస్తా రని తెలిపారు . అదే విధంగా కౌమార దశ బాలికలు కూడా పౌష్టికాహారంతో పాటు వైద్యులు సూచనలు పాటించాలన్నారు. అనం తరం పలువురు గర్భిణిలకు సీమాంతాలు, చిన్న పిల్లలకు అన్న ప్రాసనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ గీత



పాఠశాల హెడ్ మాస్టర్ డేవిడ్ అంగన్వాడి టీచర్ లు అనంతలక్ష్మి, రేణుక ,వరలక్ష్మి ,సునీత, శోభ ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్లో చిన్నారులకు పల్స్ పోలియో మందు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆదివారం వినాయక్ నగర్ 137 డివిజన్ లో ఏర్పా టు చేసిన పల్స్ పోలియో శిబిరాన్ని వినాయక్ నగర్ డెవలప్ మెంట్ కమిటీ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస సందర్శించి పలువురు చిన్నారులకు పల్స్ పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పిల్లలు పోలియో మహమ్మారి బారిన పడకుండా ఉండాలంటే సున్న వయస్సు నుండి 5 సంవత్సరాలు లోపే వారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఇది తల్లిదండ్రులుగా మీ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమ్ రాజ్ కురుమ, సత్యనారాయణ, రాజు లీలావతి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యానికి పోలియో డ్రాప్స్ తప్పని సరి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆరోగ్య వంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని బీఆర్ ఎస్ సీనియర్ నేత గుత్తి రాంచందర్ అన్నారు. ఆదివారం 137 వినాయక నగర్ డివిజన్ లోని కాకతీ య నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కాకతీయనగర్ ఉమా మహేశ్వరి టెంట్ హౌస్ దగ్గర ఏర్పాటు చేసి న ఈ శిబిరంలో ఆయన, ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బందితో కలిసి పలువురు చిన్నా రులకు పోలియో డ్రాప్స్ వేశారు. అనంతరం గుత్తి రాంచందర్ (చందూ) మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంత పాటు తమ పిల్లల ఆరో గ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పని సరిగా పోలియో డ్రాప్స్ వేయించాలని సూచించారు. నేడు




పోలియో రహిత భారత దేశంగా పేరు వచ్చిందంటే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు నిరంతరం పల్స్ పోలియో నివారణ కు చేపడుతున్న కార్యక్రమాలే కారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీ యనగర్ కాలనీ అధ్యక్షుడు ఫన్నీ దశరథ్, ఉపాధ్యక్షుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నా రు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు 2025- 10 మంది 11 నామినేషన్లు దాఖలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నామినేషన్ల ప్రారంభ దశలో పది మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సమయంలో ఒక అభ్యర్థి రెండు పత్రాలను దాఖలు చేసిన కారణంగా మొత్తం నామినేషన్ల సంఖ్య 11, అభ్యర్థుల సంఖ్య 10 గా నమోదైంది.

**నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు:**

శ్రీకాంత్ సిలివెరు – స్వతంత్రుడు, పెసరికాయల పరీక్షిత్ రెడ్డి %–% స్వతంత్రుడు, చంద్రశేఖర్ %–% స్వతంత్రుడు, పూసా శ్రీనివాస్ %–% తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి, వేముల విక్రమ్ రెడ్డి – స్వతంత్రుడు ఇబ్రహీంఖాన్ %–% స్వతంత్రుడు, ఆరావల్లి శ్రీనివాసరావు – నవతరం పార్టీ, సయ్యద్ ముస్తఫా హుస్సేన్ – స్వతంత్రుడు, సల్మాన్ ఖాన్ %–% స్వతంత్రుడు, సపావత్ సుమన్ – స్వతంత్రుడు, మొదటి రోజునే నామినేషన్ల పోటీలో ఉత్సాహం కనిపించింది. రాబోయే రోజుల్లో ఇంకా అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చని ఎన్నికల అధికారులు సూచించారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవ ముగింపు వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో హిందీ భాష దినోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్ గైబువల్లి నేతృత్వంలో నిర్వహించిన వేడుకలకు హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావ్డే అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఎస్ఐ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ శిరీష్ కుమార్ జి.చౌహాన్,విశిష్ట అతిథులుగా ప్రముఖ న్యాయవాది జె. వెంకట రామ్ నరసింహా రెడ్డి, ప్రముఖ కవయిత్రి (కేరళ) డాక్టర్ అనామిక అను, విశాల్ గ్రూప్ సంస్థల డైరెక్టర్ లలితాదేవి హిసారియా, హిందీ ప్రచారసభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురీ, కోశాధికారి ఎస్. గిరిధర్ రావు,, సాహిత్య కార్యదర్శి ఆర్.బిచ్చయ్య, విశేషాధికారి శృతికాంత్ భారతి, రిజిస్ట్రార్ శంకర్ సింగ్ ఠాగూర్, వివరణ్ పత్రికా సహాయ సంపాదకురాలు డాక్టర్ సుష్మాదేవి,, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు కె. రామచందర్ తదితరులు హాజరయ్యారు . ఈ సందర్భంగా అతిథులు , హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి మాట్లాడుతూ హిందీ భాషను సెప్టెంబర్–14, 1949 సంవత్సరంలో రాజ్యాంగంలో ఆమోదించారని గుర్తు చేశారు. కాగా రాజ్యాంగంలో హిందీని దేశ అధికార భాషా గుర్తింపు కంటే ముందే 1935 సంవత్సరంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఏర్పడి లక్షల మందికి హిందీ భాషను నేర్పించడమే కాకుండా వేల మంది ప్రభుత్వ, ప్రైవేటు హిందీ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హిందీ భాషాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న యూనివర్శిటీల ప్రొఫెసర్లను, హిందీ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, భాషాభిమానులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. హిందీ సేవా సదన్ మహా విద్యాలయం ద్వారా తెలంగాణరాష్ట్రంలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు హిందీ పాఠ్య పుస్తకాలలోని విషయాలపై నిర్వహించిన పోటీ పరీక్షల బ్రౌచర్ ను, ప్రముఖ కేరళ రాష్ట్ర రచయిత్రి డాక్టర్ అనామిక అను రచించిన ఎమ్మైక్ కథా అనయ్ కహానియా పుస్తకాన్ని ఆవిష్కరించారు. పోటీ పరీక్షలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ ప్రతినిధులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలోని హిందీ ప్రేమికులు,హిందీ ప్రచార సభ ఉద్యోగులు, హిందీ భాషాభిమానులు, హిందీ ప్రచారకులు, కేంద్ర వ్యవస్థాపకులు, వర్గ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు1 సనాతన ధర్మమే భారత దేశాన్ని కాపాడుతుంది : మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సనాతన ధర్మమే భారత దేశాన్ని కాపాడుతుందని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. భక్తి రసధార పేరుతో నేరేడ్ మెట్ ఆర్ కే పురం హనుమాన్ దేవా లయంలో పరం పూజ్యపాద్ శ్రీ భక్తి విక్రం దామోదర్ గోస్వామి మహారాజ్ జి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రవచన కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని వదల వద్దని సూచించారు. ఒకప్పు డు భారత్ విశ్వగురు అని, మళ్ళీ ఆ స్థానం కోసం మన ప్రయత్నం కొనసాగుతుందన్నా రు. ప్రపంచంలో వివిధ దేశాల్లో ఏం జరుగు తుందో మనం చూస్తున్నాం. ఎలా విధ్వంసం అవుతున్నాయో చూస్తున్నామ న్నారు. మన ధర్మ రక్షణ కోసం మీలాంటి వారు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. మా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజి గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు

## మదీనాగూడ సర్వీస్ రోడ్డును సందర్శించిన సైబరాబాద్ జాయింట్ సీపీ డాక్టర్ గజారావు భూపాల్







మియాపూర్,మేజర్ న్యూస్ : మదీనాగూడ సర్వీస్ రోడ్డును సైబరాబాద్ జాయింట్ సీపీ డాక్టర్ గజారావు భూపాల్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ సందర్శించారు. స్థానికంగా కొనసాగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను, ఫుట్‌పాత్ ఆక్రమణలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని ఫుట్ పాత్, సర్వీస్ రోడ్డు ఆక్రమణలను తొలగించాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. ఆల్విన్ కాలనీ నుంచి లింగంపల్లికి వెళ్లే దారిలో ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడాలని అన్నారు.

## రెండు నెలల్లో ప్రశాంత్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తా

### కాలనీ వాసుల సమావేశంలో కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులతో క లిసి కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో సీనియర్ సిటిజన్ భవనం నిర్మించే విషయం, కనకదుర్గ దేవాలయం ఎదురుగా వేస్తున్న రోడ్డును వెడల్పుగా వేయాలని, సీనియర్ సిటిజన్ భవనానికి మంజూరు అయిన నిధులు సరిపోవని మరిన్ని నిధులు ఇప్పించాలని కార్పొరేటర్‌ను కోరారు. ఎఫ్‌సిఐ కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో నుంచి భారీ వర్షాలకు పై నుండి వస్తున్న వరదనీటి కారణంగా ప్రశాంత్‌నగర్ కాలనీకి రావడం మూలంగా కాలనీ వాసులం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ వాసులు వివరించారు. వరద నీటి సమస్య పరిష్కారం కోసం 10 ఫీట్ల వరకు ఎల్ టైప్‌లో గోడ అమర్చాలని కార్పొరేటర్ జీహెచ్ఎంసి అధికారులకు సూచించారు. విష్ణు థియేటర్ వెనుకాల ఉన్న పార్కును అభివృద్ధిచేయాలని, చిన్న పిల్లలు ఆడుకోవడానికి, ఓపెన్ జిమ్, సాయంత్రం వేళ సీనియర్ సిటిజన్ లు, కాలనీ వాసులు వాకింగ్ చేసుకోవడానికి అభివృద్ధి పరచాలని కార్పొరేటర్‌ను కోరారు. పార్కు అభివృద్ధి కి కృషి చేస్తానని కాలనీ వాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల సమస్యలు, రోడ్ల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్, యుగంధర్‌రెడ్డి, రంగయ్యచౌదరి, గోపాల్‌రెడ్డి, బి.జె.ఎమ్ రెడ్డి, వీరాస్వామి, అధికారులు డిజిఎం రాజ్‌గోపాల్, డిఈ రఫీ, వాటర్‌వర్క్స్ ఏఇ శ్రీనివాస్, ఇంజనీరింగ్ విభాగం ఏఇ విఘ్నేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు





మియాపూర్,మేజర్ న్యూస్ : లైసెన్స్ దగ్గర నుంచి రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోతే వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ హెచ్చరించారు.సోమవారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ఆల్విన్ చౌరస్తా వద్ద స్థానిక ట్రాఫిక్ పోలీసులు, కొండాపూర్ ఎంవీఐ,ఏఎంవీఐ మనోజ్ అధికారులతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా కొండాపూర్ ఎంవీఐ, ఏఎంవీఐ మనోజ్, ఆర్‌టీఏ సిబ్బందితో కలిసి మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, ట్రాఫిక్ పోలీసులు ఆటో రిక్షాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పర్మిట్లు, ఫిట్ నెస్ సర్టిఫికెట్లు, ఔటాఫ్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్లు వంటి వివరాలను తనిఖీ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న 44 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు.

## గబ్బు వాసన సమస్యను పరిష్కరించిన బిజెపి నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈడెన్ గార్డెన్ రోడ్, రామ్ కోటి, హిమాయత్ నగర్ డివిజన్ లో గబ్బు వాసన సమస్యను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బిజెపి నేతలు పరిష్కరించారు. డాక్టర్ పహాడీ ఇంటి ఎదురుగా గత కొన్ని నెలలుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో నీరు నిలిచి, పాదాచారుల మూత్ర విసర్జనలతో గబ్బు వాసనను ఆ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని వారు బిజెపి నేతల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే అధికారులతో మాట్లాడి శుభ్రం చేయించారు. దీనిపై బీజేపీ నేతలు హైడ్రాలో ఫిర్యాదు చేసి యంత్రాంగాన్ని కదిలించారు. సమస్యను పరిష్కరించి గబ్బు వాసన నుంచి తమను రక్షించిన బిజెపి నేతలకు ఆ ప్రాంతవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ మాధవి, నేతలు మల్లేష్, అభిషేక్ యాదవ్, నందు,బూతు అధ్యక్షుడు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ఎస్.వి.రామారావు చిరస్మరణీయులు

### సంస్మరణ సభలో వక్తల నివాళి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలుగు సాహిత్య విమర్శ వికాసం కోసం జీవితాన్ని ధారపోసిన ఆచార్య ఎస్.వి.రామారావు చిరస్మరణీయులని వక్తలు కొనియాడారు. ఇటీవల దివంగతులైన ప్రముఖ విమర్శకులు, పరిశోధకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు, ఆర్ట్స్ డీన్ ఆచార్య ఎస్.వి.రామారావు సంస్మరణ సభ సోమవారం తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగింది.పెద్ద సంఖ్యలో విచ్చేసిన కవి పండితులు రామారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎల్లూరి శివారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ సి.నారాయణరెడ్డి పరిశోధన గ్రంథం తర్వాత ఆచార్య ఎస్వీరామారావు పరిశోధన గ్రంథం గౌరవాన్ని పొందిందని అన్నారు. ఆయనతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కలిసి పనిచేయటమే కాకుండా ఎంతో సాన్నిహిత్యం తమ మధ్య ఉండేదని అన్నారు.సాహిత్య విమర్శ పరిశోధన, బోధన కోసం జీవిత పర్యంతం కృషి చేశారని ఎల్లూరి శివారెడ్డి తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ ఆచార్య ఎస్.వి.రామారావు తెలుగు సాహిత్య విమర్శ రంగాన్ని సుసంపన్నం చేశారని, ఆయన తమ గురువు అని చెప్పుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇంకా ఆచార్య టీ గౌరీ శంకర్, గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు, డా. తూర్పు మల్లారెడ్డి, డా. కాంచనపల్లి, డా.నాళేశ్వరం శంకరం, డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, కొనకంచి మురళి, రింగు రామ్మూర్తి, మరుమాముల దత్తాత్రేయ శర్మ తదితరులు పాల్గొని ఆచార్య ఎస్.వి.రామారావుకు శ్రద్ధాంజలి ఘటించారు.ఆచార్య రామారావు సతీమణి స్వయంప్రభ, కుమారుడు, సాయి గిరిధర్ పాల్గొన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య సభను ప్రారంభించారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడు

### వల్లకటి రాజకుమార్‌కు సన్మానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన వల్లకటి రాజకుమార్ సోమ వారం మర్యాద పూర్వకంగా రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను, ఆర్.కృష్ణయ్య శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జా సత్యం, ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న గౌడ్,పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యప్రకాష్, గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరిక రాజు తదితరులు పాల్గొన్నారు

## విల్లాలో చోరీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: విల్లాలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో ని సదాశివ హెవెన్స్ వద్ద నివాసం ఉంటున్న గూడూరు రాజేందర్ కు చెందిన విల్లాలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రాజేందర్ అనారోగ్యాలతో కొన్ని రోజుల క్రితం హన్మకొండకు వెళ్లారు. అప్పటినుండి ఇంటిలో పనిమనిషి మాత్రం ఇంటిని శుభ్రం చేస్తూ తాళం వేసి ఉంచేది. ఆదివారం ఉదయం ఇంటి డోర్ ఓపెన్ చేసి ఉండడంతో దొంగలు పడ్డ విషయం గ్రహించి ఓనర్ కు తెలిపింది. ఈ విషయంను నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీం తో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించామని కేసును మరింత లోతుగా విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అదనపు కట్నం కోసం వేధింపులు తాళ లేక రోడ్డెక్కిన కోడలు

● కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కోడలు ధర్నా ● రూ 2 కోట్ల కట్నం ఇచ్చాం..మరో రూ 50 లక్షలు తేవాలంట ● అత్తింటినుంచి నన్ను గెంటేశారు : బాధితురాలు ● నన్ను నా భర్తను కలవనివ్వడం లేదు ● సీఎం రేవంత్ రెడ్డి గారూ...నాకు న్యాయం చేయండి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అదనపు కట్నం కోసం అత్తింటి వారి వేధింపులు తాళలేక ఓ కోడలు ధర్నాకు దిగిన సంఘటన మౌలాలిలో జరిగింది. సోమవారం బాధితు రాలు తన కుటుంబ సభ్యులు బంధుమిత్రుల తో కలిసి మౌలాలి చౌరస్తాలోని 786 హోటల్ ఎదురుగా ఉన్న స్థలంలో(తన అత్తింటి సమీపంలోనే) ధర్నా చేసింది. ప్ల కార్డులు చేతబూని, బిగ్గరగా నినాదాలు చేశారు. తన అత్తింటి వారి నుంచి రక్షణ కల్పించాలని, తనకు న్యాయం చేయాలని ఆమె తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మహిళా కమిషన్ ను, పోలీసులను వేడుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి . మౌలాలి డివిజన్ మాజీ కార్పొరేటర్ భారతి రాజుగౌడ్ చిన్న కుమారుడు హరికృష్ణ గౌడ్ తో తనకు 2024 నవంబర్‌లో కీసరలోని కేబీఆర్ ఫంక్షన్ హాల్ లో బంధుమిత్రులు సమక్షంలో అంగరంగవైభవంగా వివాహం జరిగిందని చెప్పింది. వివాహా సమయంలోనే తన తల్లిదండ్రులు అల్లునికి 2 కోట్ల రూపా యల వరకూ కట్నం ఇచ్చినట్టు తెలిపింది. అయితే, పెళ్లి జరిగి నెలరోజులు గడవక ముందే భర్త, అత్త, ఆమె కుటుంబ సభ్యులు అందరూ అదనపు కట్నం కోసం తనను వేధించారని బాధితురాలు కన్నీటి పర్యంత




మైంది. వివాహా సమయంలోనే తన పుట్టింటి వారు కట్న కానుకల కింద మొత్తం రూ 2 లక్షల వరకు ముట్ట చెప్పారని, మళ్ళీ మరో రూ 50 లక్షలు తెచ్చి ఇస్తే, తన భర్త వ్యాపా రం చేసుకుంటాడని, అదనపు కట్నం తెచ్చి ఇస్తేనే మీ కాపురం కొనసాగుతుందని అత్తిం టి వారు ఖరాఖండిగా తేల్చి చెప్పి, తనను ఇంటి నుంచి బయటకు పంపారని బాధితు రాలు వాపోయింది. గత మూడు నెలలుగా తాను, తన పుట్టింటిలోనే ఉంటున్నానని,




భర్త కూడా తనను అత్తింటికి తీసుకుని వెళ్ళ టానికి రావడం లేదని తెలిపింది.పలు మార్లు తాను అత్తింటికి వెళ్ళాలని ప్రయత్నించినా తనను లోపలికి అనుమతించ లేదన్నారు. తన అత్తింటి వారు తమ రాజకీయ పలుకు బడి ఉపయోగించి, తమపై ఒత్తిడి తెస్తున్నా రని, తన తరుపున మాట్లాడటానికి వచ్చిన కుటుంబ సభ్యులపై కూడా దాడి చేశారని ఆమె తెలిపారు. తనపై తప్పుడు ఆరోపణ లు చేస్తూ తనను, తన కుటుంబాన్ని తీవ్ర మనోవేదనకు గురి చేశారని బాధితురాలు వాపోయింది. తన భర్తతో తనను కలవకుం డా, అత్తింటి వారు పదే పదే అడ్డుకుంటున్నా రని ఆమె ఆరోపించింది. తన భర్తతో తనను కలపాలని, తనకు తగిన న్యాయం జరిగేంత వరకూ అందరి మద్దతుతో ఈ పోరాటం కొన సాగిస్తానని బాధితురాలు స్పష్టం చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళా కమిషన్ , మల్కాజిగిరి పోలీసులు సత్వరమే జోక్యం చేసుకుని తనకు తగిన న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంది

# పేదింటి ఆడబిడ్డలకు ఆసరా కల్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలు

## పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీము బారక్ పథకాలు వరంలా మారాయని పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్,చందానగర్, భారతి నగర్ డివిజన్ లలోని పలువురికి కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 186 మంది లబ్ధిదారులకు రూ. 1,86,21,576/- ఒక కోటి ఎనభై ఆరు లక్షల ఇరవై ఒక వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయల చెక్కులను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%శా%పేదింటి ఆడపడుచుల పెండ్లిండ్లకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్నగా మారారన్నారు. ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు , కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు చోరిపై అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఓటు చోరిపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అవగాహన కల్పించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఓటు చోరి సంతకం ప్రచార సమావేశం నిర్వహించారు. అనంతరం సంతకాల సేకరణలో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ తో పాటు నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాసామ్యాన్ని ఖునీ చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వన్ని ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నారు కాబట్టి వారికి అండగా మనం అందరం ఉండాలని కోరారు. ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి.. ఆ శక్తిని అంతం చెయ్యడం ఎవ్వరి తరం కాదని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతవకలు జరగకుండా ఉండేదుకు దేశం నలుమూలల ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్,



సెక్రటరీ విశ్వనాథన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వంలో ఓటు చోరి సంతక ప్రచార సమావేశం నిర్వహించి ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే అని నియోజకవర్గం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సంక్షేమా సంఘాల నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల పురస్కారాలు ప్రదానం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సుద్దాల జానకమ్మ హనుమంతు సాహితీ జానపద నృత్య పురస్కారాల ప్రధానోత్సవం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఘనంగా జరిగింది. రచయిత్రి ఓల్గా ప్రజా గాయని మధుప్రియ లాలి నిధి( నృత్యం)లకు పురస్కారాలను ప్రధానం చేశారు. జస్టిస్ సూరెపల్లి నంద( తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి) హైదరాబాద్ కలెక్టర్ హరిచందన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ ఎస్.రఘు సుద్దాల సుధాకర్ తేజ( సభాధ్యక్షత) వహించారు. ఎన్ రెడ్డి రాంరెడ్డి / మడిమడకల నర్సిరెడ్డి- బాల్య స్నేహితులకు ప్రత్యేక సన్మానం జరిగింది రచ్చ భారతి / సీహెచ్ స్వప్న/సాహితి /డా. సుద్దాల అశోక్ తేజా వేడుకను సమన్వయం చేశారు.

## 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు

### - బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ ప్రత్యక్షంగా పాల్గొంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఏంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు వెల్లడించారు. రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే అన్ని రాజకీయ పార్టీలనూ కలుపుకుని ముందుకు సాగాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కొందరు వంకర వంకరగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన కూడా ఉందని స్పష్టం చేశారు. 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ మద్దతు ఇవ్వాలని కోరుతూ 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) జెఎసి ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, కో ఛైర్మన్లు రాజారాం యాదవ్, మీడియా కో -ఆర్డినేటర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం పతినిధి బృందం హైదరాబాద్ మఖ్దూం భవన్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశి వరావుకు సోమవారం లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీ య కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, జాతీయ సీనియర్ నాయ కులు సయ్యద్ అజీజ్ పాషా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాయకులు డిజి. సాయిలు గౌడ్, నాగభూషణం, మారగోని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# నూతన బస్‌స్టాప్‌ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా ప్రాంతంలో హొనర్ ఆక్వాంటిస్ బ్రిక్స్ స్కైవుడ్స్ సమీపంలో నూతన బస్‌స్టాప్‌ను సోమవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ,బర్కత్‌పుర డిపో మేనేజర్ ఆర్. మంజుల ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బస్‌స్టాప్ ఏర్పాటుతో పరిసర ప్రాంత నివాసితులకు రవాణా సౌకర్యాలు మరింత సులభతరం కానున్నాయని, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు వృద్ధులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే, బస్‌స్టాప్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం షెడ్ నిర్మాణానికి తన వ్యక్తిగత నిధులు వెచ్చిస్తానని తెలిపారు. ప్రజా అవసరాలు దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసులను పెంచాలని, కొత్త రూట్లను ప్రవేశపెట్టాలని అభ్యర్థించారు. డిపో మేనేజర్ మంజుల సానుకూలంగా స్పందించి, వారి వినతులను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బ్రిక్స్ స్కైవుడ్స్ గేట్ కమ్యూనిటీ క్లబ్ హౌస్‌లో జరిగిన సమావేశానికి కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హొనర్ ఆక్వాంటిస్ బ్రిక్స్ స్కై వుడ్స్ నివాసితులు తమ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రహదారుల పనులు, పాత్ హోల్స్ మరమ్మత్తులు, ఓపెన్ నాలా కవరింగ్, లేక్ డెవలప్మెంట్, స్మశాన వాటిక సుందరీకరణ, తాగునీటి వసతి మెరుగుదల, విధి దీపాలు సక్రమంగా పని చేసేలా చర్యలు పారిశుధ్య పనులను మెరుగుపరచాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. ఈ విషయాలపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హొనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కై వుడ్స్ ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓపెన్ నాలా కవరింగ్,పాత్ హోల్స్ మరమ్మత్తులు, లేక్ డెవలప్మెంట్, స్మశాన వాటిక సుందరీకరణ,మరియు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి అమలు చేస్తామని తెలిపారు. అలాగే, పెరుగుతున్న జనాభా దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచి, సరైన లెవల్స్‌తో అనుసంధానం చేస్తూ, ఒక్క కాలనీ నుండి మరొక కాలనీకి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంత్ నాయక్, బ్రిక్స్ స్కై వుడ్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సెక్రెటరీ బి ఆర్ రెడ్డి,హొనర్ ఆక్వాంటిస్ ప్రెసిడెంట్ చిదంబరం, వైస్ ప్రెసిడెంట్ సందీప్,కమ్యూనిటీ సభ్యులు నవీన్, శంకర్, సీనియర్ నాయకులు గోపి నాయక్, రాజు నాయక్,సుమన్, నరసింహ, నర్సింగ్, ప్రకాశ్, రాథోడ్, శ్రీశైలం,హొనర్ ఆక్వాంటిస్ బ్రిక్స్ స్కై వుడ్స్ అపార్ట్మెంట్ వాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.సి.సి. నోవాటెల్‌లో జి.సి.సి. సమ్మిట్ మూడవ ఎడిషన్ రెండు రోజుల కార్యక్రమం








సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ : హెచ్.ఐ.సి.సి. నోవాటెల్‌లో ఈనెల 9,10 తేదిల్లో జరిగిన జి.సి.సి. సమ్మిట్ మూడవ ఏడిషన్ కార్యక్రమంను పురస్కరిం చుకుని "భారతదేశంలోని జి.సి.సి. కంపెనీల్లో రియల్ ఏస్టేట్ పాత్ర–విశ్రాంతినుంచి ప్రపంచ నాయకత్వం వరకు" అనే అంశంపై ప్యానల్ చర్చా జరిగింది. ఈ కార్యక్రమంను ఎస్.ఐ.ఆర్.సి. హైదరాబాద్ బ్రాంచ్,సెంటర్ ఆఫ్ ఏక్సలెన్స్ హైదరాబాద్‌ల సంయుక్త ఆధ్వర్యం లో నోవాటెల్‌లో నిర్వహిం చిన జి.సి.సి. సమ్మిట్‌లో భారత దేశాన్ని అకౌంటింగ్ జి.సి.సి.గా ప్రమోట్ చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ఐ.టి.,పరిశ్రమల శాఖ మంత్రి కె.టి.ఆర్.,అసెట్ ఎన్ఎక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు,ఎం.డి. సిద్దార్థ్ షా, సి.ఈ.ఓ. నిషిత్ షాతోకల్సి దయా నివాస్ శర్మ,సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా,రాజేష్ పగడాల,ప్రెసిడెంట్ ,టి.ఐ.ఈ.శ్రీకర్ యద్దనపూడి, సిఎఫ్.ఓ. బ్రాడ్‌రిడ్జ్,విజయ్ పసుపులతి,ఐ.సి.ఏ.ఐ. జి.సి.సి. గ్లోబల్ కెపాబిలిటీ సమ్మిట్‌లో ఐ= స్పొట్ర్ చీఫ్ ఎక్స్‌పిరియన్స్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్యానెలిస్టులు, రియల్ ఏస్టేట్‌లో వ్యాపారాన్ని స్థాపించడానికి జి.సి.సి.లో రియల్ ఏస్టేట్ పాత్ర అనే అంశంపై జరిగిన ప్యానెల్ చర్చలో,సిద్దార్థ్ షా,నాణ్యమైన కార్యాలయాలు, గృహాలు, ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, మెట్రో రైలు కనెక్టివిటీ మొదలైన వాటిని అందించడంలో బిల్డర్ల పాత్ర గురించి వారు మాట్లాడుతూ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో ప్రభుత్వ పాత్రను,ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను అందించడంలో ప్రైవేట్ రంగం పాత్రను ఆయన హైలైట్ చేశారు. ఇది భారతదేశంలో జి.సి.సి. తన కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి సహాయపడిందని, దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు హైదరాబాద్‌ను తమ నివాసంగా మార్చుకోడానికి విశ్వ నగర సంస్కృతి, వైవిధ్యం ఎంతో సహాయపడుతుందని సిద్దార్థ్ షా అన్నారు. ప్యానల్ చర్చ తర్వాత ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియాద్వారా అసెట్ ఏక్ ఎక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ సిద్దార్థ్ షాను ఘనంగా సత్కరించారు.

# గ్యార్వి షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని కూరగాయల మార్కెట్ లో గ్యార్వి షరీఫ్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అందరి సమక్షంలో జరుపుకునే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, యూసుఫ్, అక్బర్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, అజామ్,



అజీమ్, సల్మాన్, మోయస్, శ్రీనివాస్, రాజు, లాల, చిన్న, రవి, ప్రభాకర్ రెడ్డి, షరీఫ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ నేత

## సామాజిక సేవతో పాటు ప్రజల మంచి కోరే నాయకుడు నవీన్ యాదవ్ – ఫయాజ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, రహ్మత్‌నగర్ డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్ష్యులు ఫయాజ్ కాంగ్రేస్ గూటికి చేరారు. యూసుఫ్‌గూడలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ సమక్షంలో ఫయాజ్ పార్టీ కండువా వేసుకొని కాంగ్రేస్ పార్టీలో చేరారు. అనంతరం ఫయాజ్ మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన, 20 సంవత్సరాలకు పైగా సామాజిక సేవ చేస్తు నిస్వార్ధ రాజకీయాలకు ఉదాహరణగా నిలుస్తున్న నవీన్ యాదవ్‌కు అండగా ఉండాలని నేడు కాంగ్రేస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# పాడెల్ ఓపెన్‌లో స్పెయిన్ క్రీడాకారుల హవా




అమీర్ పేట,మేజర్ న్యూస్:హైదరాబాద్‌లో జరిగిన ఎఫ్ఐపీ సిల్వర్ రాధా టీఎంటీ ఇండియన్ ఓపెన్ పాడెల్ టోర్నమెంట్‌లో స్పెయిన్ క్రీడాకారులు తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. మహిళల,పురుషుల విభాగాల్లో టైటిళ్లను గెలుచుకున్నారు. నగరంలోని కేపీజీబీఏ కోర్టులో జరిగిన మహిళల ఫైనల్‌లో టాప్ సీడ్ స్పెయిన్ జోడీ లూసియా మాన్విలో అలార్జా – లూసియా లుజాన్ రోడ్రిగ్జ్, మూడు సెట్ల హోరాహోరీ పోరులో 6–3, 4–6, 6–1తో ఎం. కోయెక్%–% వి. కుర్జ్‌పై విజయం సాధించి టైటిల్ గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో స్పానిష్ ద్వయం అద్భుతమైన నెట్ ప్లేతో ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఇక పురుషుల ఫైనల్ కూడా ఇద్దరు స్పెయిన్ జంటల మధ్యే జరిగింది. నాలుగో సీడ్ జి. ఫిగెరోలా శాంటియాగో%–% ఆర్. బెల్మాంట్ పాస్టర్ తమ దేశస్థులే అయిన ఆరో సీడ్స్ ఎం.మెలేరో బెర్నాల్%–% ఎన్. జురితాపై 6%–3, 7–%5 తేడాతో వరుస సెట్లలో గెలిచి పురుషుల టైటిల్‌ను కైవసం చేసుకున్నారు.

# కేటీఆర్,హరీష్ రావుల ఆశీర్వాదం తీసుకున్న రవీందర్ యాదవ్





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కేటీఆర్,హరీష్ రావు లు రవీందర్ యాదవ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం కేటీఆర్, హరీష్ రావులు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న రవీందర్ యాదవ్ కు రానున్న రోజుల్లో మంచి అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలో రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ఆయన వెల్లడించారు. కష్టపడిన కార్యకర్తలకు పార్టీ అవకాశం ఇస్తుందన్నారు. ఉద్యమకాలం నుంచి పార్టీ కోసం రవీందర్ యాదవ్ శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా పని చేసి విజయతీరాలకు చేర్చారని ప్రశంసించారు.

# చిక్కులకు గుడ్‌బై మెరిసే జుట్టుకి హాయ్!




ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : ఫ్రిజ్‌కు చెక్ పెడుతూ, మెరిసే జుట్టుకి కొత్త నిర్వచనం ఇస్తూ ప్రముఖ హెయిర్ కేర్ బ్రాండ్ స్ట్రీక్స్ తన షైన్ హెయిర్ సీరమ్‌కు బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్‌ను కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. “ఫ్రిజ్ గాన్, స్మూత్ షైన్ ఆన్” పేరుతో రూపొందించిన టీవీ కమర్షియల్‌లో సారా తన సరదా, ఆత్మవిశ్వాసభరితమైన అటిట్యూడ్‌తో, సెకన్లలో మెరిసే, మృదువైన జుట్టును అందించే ఈ సీరమ్ మేజిక్‌ను ప్రదర్శించింది. సహజ సౌందర్యం, యువతను ఆకర్షించే శైలి, జుట్టు సంరక్షణలో చక్కదనం కలగలసిన సారా వ్యక్తిత్వం స్ట్రీక్స్ బ్రాండ్ తత్వానికి సరిపోతుందని సంస్థ పేర్కొంది. ఈ కొత్త ప్రచారంలో రోజువారీ పరిస్థితుల్లో గాలులతో కూడిన ప్రయాణాలు, హడావిడిగా జరిగే క్షణాల్లో జుట్టు చిక్కులు, ఫ్రిజ్‌ను ఎలా తక్షణం సరిచేయవచ్చో చూపించారు. ఒకే టచ్‌తో స్మూత్, షైన్ అందించే సీరమ్‌గా ఈ ప్రచారం నిలుస్తోంది. హెచ్‌ఆర్‌ఐపిఎల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ప్రియాంక పూరి మాట్లాడుతూ, “సారా అలీ ఖాన్ స్ట్రీక్స్ స్పిరిట్‌ను అద్భుతంగా ప్రతిబింబిస్తారు. జుట్టు సంరక్షణ అంటే కేవలం ఉత్పత్తి వాడటం కాదు, అది విశ్వాసం, వ్యక్తిత్వం కూడా. ‘ఫ్రిజ్ గాన్, స్మూత్ షైన్ ఆన్’ క్యాంపైన్ ద్వారా ప్రతి మహిళ తన రోజువారీ శైలిలో మెరుస్తూ ముందుకు సాగాలని మా లక్ష్యం” అని తెలిపారు. ఈ సందర్భంగా సారా అలీ ఖాన్ మాట్లాడుతూ,“స్ట్రీక్స్ కుటుంబంలో చేరడం చాలా ఆనందంగా ఉంది. నాకు జుట్టు అంటే కేవలం లుక్ మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసానికి ప్రతీక. స్ట్రీక్స్ షైన్ సీరమ్ తక్షణమే మెరుపు, మృదుత్వం జోడించి, ప్రతి లుక్‌కి కంప్లీట్ టచ్ ఇస్తుంది” అన్నారు. వాల్నట్ ఆయిల్ మరియు విటమిన్ ఈ తో సమృద్ధిగా ఉండే స్ట్రీక్స్ షైన్ హెయిర్ సీరమ్ తక్షణ మెరుపు, మృదుత్వం, చిక్కులు లేని సిల్కీ ఫినిష్ అందిస్తుంది. ఇది 45 ఎంఎల్ 100ఎంఎల్,200 ఎంఎల్ ప్యాక్స్‌లో అందుబాటులో ఉంది. అలాగే ఫ్రిజ్ కంట్రోల్, హీట్ ప్రొటెక్ట్, మాయిశ్చర్ బూస్ట్ వంటి ప్రత్యేక వెర్షన్‌లలో కూడా లభిస్తుంది.

## అరబిందో కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని అరబిందో కాలనీ వాసులు కాలనీలోని పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అరబిందో కాలనీ వాసులు కాలనీలోని పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై తనను కలవడం జరిగిందని, త్వరలోనే కాలనీలో స్వయంగా పర్యటించి విడతల వారిగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక చొరవతో డివిజన్లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరబిందో కాలనీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, రాంబాబు,



బాలరెడ్డి, లోకేష్, రమేష్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, నగేష్, నర్సిరెడ్డి, మోహన్, రాజశేఖర్ రెడ్డి, బాలకృష్ణ, కె ఏస్ బాబు, బద్రి, ఉమామహేశ్వరరావు, రమేష్, ప్రదీప్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రెన్ - కొత్త కార్యాలయం ప్రారంభం




అమీర్ పేట,మేజర్ న్యూస్:డివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రెన్ తన అభివృద్ధి ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది.సోమవారం కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడం,సరికొత్త లోగోను ఆవిష్కరించడం జరిగింది.డివీ,డివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ఛైర్మన్ డా.మురళి కొత్త కార్యాలయాన్ని ప్రారంభించి గత దశాబ్ద కాలంలో ఫౌండేషన్ చేసిన సేవలను ప్రశంసించారు.“డిఎఫ్ జీసి మన విలువల ప్రతిబింబం ౦ శాస్త్రం ఆధారంగా నడిచే దయ,మరియు నిష్ఠతో కూడిన సేవ.ఈ రోజు మనం చూస్తున్న పురోగతి దీర్ఘకాలిక అంకితభావం మరియు సమిష్టి సంకల్ప ఫలితమే.ప్రతి పిల్లవాడి సామర్థ్యాన్ని గుర్తించి వారికి అవకాశాలను సృష్టించే ఉద్యమంగా ఈ ప్రయత్నం రూపాంతరం చెందడం హర్షదాయకం”అన్నారుకొత్త డిఎఫ్ జీసి లోగోను నిలిమా డివీ,మేనేజింగ్ ట్రస్టీ, సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ లోగో సానుభూతి,విశిష్టత మరియు నిరంతరతను ప్రతిబింబించే పునరుద్ధరిత దృష్టిని సూచిస్తుంది.“వర్ణం ఆ ఆత్మను అందంగా ప్రతిబింబిస్తుంది,”అని నిలిమా డివీ తెలిపారు.ఇది సంరక్షణ యొక్క వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ,ప్రతి పిల్లవాడి ప్రత్యేకతను గుర్తించి,ఆదరించి,జరుపుకునే వేదికగా విస్తరిస్తోందని తెలిపారు.

## ఫెర్టీ9లో ప్రొఫెసర్ రాయ్ హెూంబర్గ్ కొత్త క్లినికల్ రీసెర్చ్ అడ్వైజర్‌గా నియామకం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: భారతదేశంలో వంధ్యత్వ సమస్యలు వేగంగా పెరుగుతున్న వేళ, ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ దేశంలోని ఫెర్టిలిటీ పరిశోధనను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ ప్రసిద్ధ రీప్రొడక్టివ్ మెడిసిన్ నిపుణుడు ప్రొఫెసర్ రాయ్ హెూంబర్గ్ ను తమ క్లినికల్ రీసెర్చ్ అడ్వైజర్ గా నియమించినట్లు ఫెర్టీ9 ప్రకటించింది. ఇటీవల విజయవంతంగా ముగిసిన “ఫెర్టిజ్ఞాన్ 2025” అంతర్జాతీయ సదస్సు అనంతరం ఈ నియామకం జరిగింది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా నిపుణులు పాల్గొని ఆధునిక ఫెర్టిలిటీ ధోరణులు, సాంకేతికతలు, మరియు వైద్య విధానాలపై చర్చించారు. ప్రొఫెసర్ హెూంబర్గ్ మాట్లాడుతూ “ఫెర్టీ9 చూపించిన శాస్త్రీయ ఆసక్తి మరియు సమర్పణ నన్ను ప్రేరేపించాయి. భారతదేశం వంధ్యత్వ సమస్యను సీరియస్‌గా ఎదుర్కొంటూ కొత్త పరిష్కారాలను అన్వేషించడానికి సిద్ధంగా ఉంది. పరిశోధన ఆధారిత ఫెర్టిలిటీ కేర్ భారత దంపతుల జీవితాలను మార్చగలదు,” అన్నారు. ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ, “వంధ్యత్వం ఇప్పుడు వ్యక్తిగత సమస్య కాదు, ఇది జాతీయ స్థాయి సవాలుగా మారింది. భారత మహిళల అండాశయ వృద్ధాప్యం యూరోపియన్ మహిళల కంటే సగటున 6.3 సంవత్సరాలు ముందుగానే వస్తుంది. కాబట్టి భారత శరీర శాస్త్రాన్ని అర్థం చేసుకుని స్వదేశీ డేటా ఆధారంగా చికిత్సా పద్ధతులు రూపొందించడం అత్యవసరం,” అని పేర్కొన్నారు. అదే విధంగా, ఫెర్టీ9 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ వినేశ్ గాధియా మాట్లాడుతూ, “పాశ్చాత్య




మోడళ్లను కేవలం అనుసరించడం కాకుండా, భారత జన్యు మరియు జీవనశైలి భిన్నత్వాన్ని దృష్టిలో ఉంచుకుని దేశానికి ప్రత్యేకమైన రీప్రొడక్టివ్ అధ్యయనాలు చేయడం అవసరం. ఈ దిశగా ఫెర్టీ9 ముందడుగు వేసింది,” అన్నారు. ఫెర్టీ9 ఎంబ్రియాలజీ కన్సల్టెంట్ మిస్టర్ జావియర్ హెర్రెరో జపాటా మాట్లాడుతూ, “ప్రతీ విజయవంతమైన ఐ వి ఎఫ్ ఐ వి ఎఫ్ వెనుక శాస్త్రీయ ఖచ్చితత్వం మరియు అనుభవం ఉంది. ఫెర్టీ9 యొక్క నాణ్యతా ప్రమాణాలు అనేక జంటలకు తల్లిదండ్రుల ఆనందాన్ని అందిస్తున్నాయి,” అని తెలిపారు. ఈ నియామకం ద్వారా ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ భారతీయ ఫెర్టిలిటీ పరిశోధనకు ప్రపంచ స్థాయి దిశనిచ్చి, భవిష్యత్తులో రీసెర్చ్ ఆధారిత చికిత్సా విధానాలకు మార్గం సుగమం చేయనుంది.

## సెప్టెంబర్ నెలలో నగర సైబర్ క్రైమ్ పోలీసులు సాధించిన విజయాలు

**మొత్తం 320 ఫిర్యాదుల స్వీకరణ–222 ఎఫ్.ఐ.ఆర్. కేసుల నమోదు**

**59 మంది నిందితుల అరెస్టు–నిందితుల నుంచి రూ.86,64,827లు రిఫండెడ్**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు సెప్టెంబరు నెలలో చేపట్టిన చర్యల్లో మొత్తం వివిధ మోసపూరితమైన కేసుల్లో దేశంలోని 8 రాష్ట్రాలకు చెందిన 59 మంది నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.86,64,827లను రికవరిచేసి,బాధితులకు అందజేసినట్లు నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. ధార కవిత తెలిపారు. సెప్టెంబర్ నెలలో మొత్తం 320 ఫిర్యాదులు అందినట్లు, వాటిలో 222 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు అయ్యావని,ఇందులో 106 ఎఫ్.ఐ.ఆర్.లను జోనల్ సైబర్ సెల్స్‌వారు రిజిస్టర్డ్ అయ్యాయి. నగర సైబర్ క్రైమ్ పోలీసులు సెప్టెంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ ఆపరేషన్‌ను నిర్వహించారు. ఇందులో ఇన్‌వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కేసులో 28,డిజిటల్ అరెస్టులో 6 ,పార్ట్ టైమ్ ఇన్‌వెస్ట్‌మెంట్–4,మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ కేసు–2,క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్–4,మూవీ పైరసీ–3,జాబ్ ఫ్రాడ్–1,ట్రేడింగ్ ఫ్రాడ్–1,సోషల్ మీడియా రిలేటెడ్–4,సోషల్ మీడియా టిప్ లైన్–1,అన్‌ఆథరైజ్డ్ ట్రాన్సక్షన్3,ఇతర రెండు కేసులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఛేధించి, నిందితులనుంచి తగిన డబ్బులను స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేశారు.

## జహానుమాలోని సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్‌లో “గో గ్రీన్, బ్రీత్ గ్రీన్” అవగాహన కార్యక్రమం




చార్మినార్, మేజర్ న్యూస్: విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి హైదరాబాద్ పాతబస్తీలోని జహానుమాలోని సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్‌లో “గో గ్రీన్, బ్రీత్ గ్రీన్” అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన పర్యావరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యావరణాన్ని రక్షించడం, పర్యావరణ వ్యవస్థల సహజ సమతుల్యతను కాపాడుకోవడం యొక్క తక్షణ అవసరాన్ని ఎత్తిచూపే ఒక ఆయన ఉపన్యాసం ఇచ్చారు. జంతు జాతుల విలుప్తత పర్యావరణ సమతుల్యతకు భంగం కలిగిస్తుందని, పరాగసంపర్కం, విత్తనాల వ్యాప్తి మరియు తెగులు నియంత్రణను ప్రభావితం చేస్తుందని డాక్టర్ ఎ. విజయ భాస్కర్ రెడ్డి నొక్కి చెప్పారు. ఆయన పర్యావరణ వ్యవస్థ పరస్పర ఆధారిత సూత్రం మరియు పాల్ ఎర్లిచ్ రాసిన రివెట్ పాప్పర్ పరికల్పనను వివరించారు, జాతుల నష్టాన్ని విమానం దాని రివెట్లను కోల్పోవడం ద్వారా బలహీనపడటంతో పోల్చారు – ప్రతి జాతి జీవిత వలయాన్ని నిర్వహించడంలో ముఖ్యమైనదని ఇది ఒక హెచ్చరికగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని హెడ్ మాస్టర్ బ్రదర్ షో రెడ్డి మార్గదర్శకత్వంలో సమన్వయం చేశారు. మొత్తం 83 మంది ఎన్సీసీ క్యాడెట్లు ఈ సెషన్‌లో పాల్గొని, పరిశుభ్రమైన, పచ్చటి గ్రహం కోసం తోడ్పడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈ కార్యక్రమం “గో గ్రీన్, బ్రీత్ గ్రీన్ ౦ మా భవిష్యత్తు దానిపై ఆధారపడి ఉంటుంది!” అనే నినాదంతో ముగిసింది.

## రియల్టర్లకు నోటిసులివ్వాలని పంచాయతి కార్యదర్శికి చెప్పాం

**వేజన్న, ఎంపిఒ, ఇంచార్జ్ ఎంపిడిఓ – మాడ్గుల**

మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతిలోని సర్వే నెంబర్ 117లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటుచేసిన రియాల్టర్లకు వెంటనే నోటీసులు ఇవ్వాలని పంచాయతి కార్యదర్శికి చెప్పడం జరిగింది. సదరు రియాల్టర్లు తమవద్ద ఉన్న ఆధారాలు, ప్రభుత్వ అనుమతులు చూపకపోతే వెంటనే అట్టి వెంచర్‌లోని హద్దురాళ్ళను తొలగింపజేసి తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తాం.అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి శివారు 117 సర్వే నెంబర్‌లో ఎలాంటి ఫాంల్యాండ్‌కు గాని, వెంచర్ ఏర్పాటుకు గాని అనుమతించలేదు. కొనుగోలుదారులు కూడ తాము కొంటున్న స్థలం, భూములకు సంబంధించి సమగ్రంగా విచారించి, డిటిసిపి, హెచ్‌ఎండిఏ అప్రూవల్ ఉందా లేదా అన్నది పరిశీలించాకే కొనుగోళ్ళు చేయాలి.

## రియల్టర్‌కు నోటీసులిచ్చి అక్రమ వెంచర్‌ను తొలగిస్తాం

**వినోద్, పంచాయతి కార్యదర్శి– అప్పారెడ్డిపల్లి**

అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి సర్వే నెంబర్ 117లో గుడితాండ సమీపంలో అక్రమ వెంచర్ ఏర్పాటుచేసినట్లు ఈరోజే తెలిసింది. మంగళవారం అట్టి వెంచర్‌ను సందర్శించి ప్రభుత్వ అనుమతుల గురించి వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీచేస్తాం. సరైన ఆధారాలు లేకపోతే ఉన్నతాధికారులకు నివేదించి వెంచర్‌లోని హద్దురాళ్ళను తొలగిస్తాం.

# విద్యా శాఖ కమీషనర్ డా.ఈ. నవీన్ నికోలస్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న నాంపల్లి డిప్యూటీ ఐ.ఓస్. జి. విశ్వనాథం గుప్తా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నాంపల్లి జోన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్,ప్రభుత్వ ఆలియా మోడల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డా. జి. విశ్వనాథం గుప్తా సోమవారం లక్డికాపూల్‌లోని రాష్ట్ర విద్యా శాఖ కమీషనరేట్ కార్యాలయంలో ,కమీషనర్ డా. ఈ. నవీన్ నిలోలస్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జి. విశ్వనాథం గుప్తా పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూచురుకైన పాత్రను పోషించి,ఇక్కడి పాఠశాలలో 6వ తేదినుంచి 9వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులకోసం ఓ వినూత్నంగా ఆర్థిక సాక్షారత కార్యక్రమంను అమలుచేస్తున్నారు. ఆయనతోపాటు నిబద్ధతగల బోధన సిబ్బంది,స్థానిక స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ఈ వినూత్న కార్యక్రమంను విద్యార్థులకు కీలకమైన ఆర్థిక జ్ఞానాన్ని అందించడంలో ఆయన ఎంతో కీలక పాత్రను పోషించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాల ఆధారంగా నిర్మితమైన ప్రత్యేక శిక్షణను ఇచ్చి,బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, భీమా సంస్థలకు తగిన అవగాహన పర్యటనలు,ప్రాయోగిక అవగాహన సెషన్లు,బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం,నిర్వహణ ఇంటర్నెట్ బ్యాకింగ్,క్రెడిట్,డెబిట్ కార్డుల వినియోగం,రుణ ప్రక్రియలు,ఆర్థిక ప్రణాళికల గురించి తగిన అవగాహన కల్పించారు. ఈఈ కార్యక్రమంవల్ల విద్యార్థుల్లో వీటిపట్ల ఎంతో ఆసక్తిని,ఆశయాన్ని రేకేత్తించారు. ఒక విద్యార్థి తన కలను పంచుకుంటూ దేశ వ్యాప్తంగా కాఫీ షాపుల శ్రేణిని స్థాపించాలనుకుంటున్నారని, మరోకరు తమ పూర్వికుల భూమిని అమ్మి దేశానికి సేవ చేసే కార్పొరేట్ సంస్థలను స్థాపించాలన్న దృష్టిని వ్యక్తంచేశారు. విద్యార్థులు ఉత్సాహంగా స్పందిస్తూ, భవిష్యత్తుకు అవసరమైన ఆర్థి కార్యకలాపాలపై పూర్తి నమ్మకం,స్పష్టతను పొందుతున్నారు. ఇక్కడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విశ్వనాథం గుప్తా, ఎంతో చొరవ తీసుకుని,ఇక్కడి పాఠశాలలో చదువుతున్న 6వ తరగతినుంచి 9వ తరగతికి చెందిన విద్యార్థులకు ప్రత్యేకంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ముందు జాగ్రత్త చర్యగా బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రారంభించి,పూర్తి స్థాయిలో అమలుచేసి, ఎందరేందరో విద్యార్థులకు వీటిమీద పూర్తి అవగాహన కల్పించి, వారిని ఉత్తమ స్థాయి దిశగా తీసుకెళ్ళేందుకు తనవంతు బాధ్యతగా శ్రమిస్తున్నందుకుగాను పాఠశాల విద్యాశాఖ కమీషనర్ డా. ఈ నవీన్ నికోలస్ ప్రత్యేకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విశ్వనాథం గుప్తాను ప్రత్యేకంగా తన కార్యాలయానికి పిలిపించుకుని, జి. విశ్వనాథం గుప్తాను ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రాన్ని అందజేసి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా కమీషనర్ డా. ఈ. నవీన్ నికోలస్ మాట్లాడుతూ ఆర్థిక సాక్షారతకోసం విద్యార్థులను బాధ్యతయుతమైన,సమాచారంగల పౌరులుగా,భవిష్యతు నాయకులుగా తీర్చిదిద్దవల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు.

# జిల్లా కలెక్టరేట్‌లో సి.పి.ఆర్.పై జిల్లా ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

## -జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సి.పి.ఆర్.పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సి.పి.ఆర్. అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిగారి ఆదేశాలమేరకు సి.పి.ఆర్.పై జిల్లా అధికారులు, ఉద్యోగులు,వివిధ విభాగాల సిబ్బందికి అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేసి, సి.పి.ఆర్.పై తగిన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్డియో ఫల్మనరీ రిససిటేషన్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలనేఉ ఏలా కాపాడగలమో ఆనే విషయాన్ని గ్రహిస్తే,ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటలకు ఎంతో వీలుకలుగుతుందన్నారు. కిమ్స్ వైద్య నిపుణులు డా. శేఖర్ ప్రసంగిస్తూ వ్యక్తి శ్వాస తీసుకోవడం లేదా గుండె ఇతర ఆకస్మాత్తుగా సంభవించే సంఘటనలవంటి అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్. చేయడం చాలా ముఖ్యమని,ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని,ప్రజలకు సి.పి.ఆర్. పద్ధతులను నేర్పడంతో తద్వారా అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పదించగలరని ఆయన చెప్పారు. జిల్లాలో ఈనెల 13వ తేదినుంచి 17వ తేదివరకు కార్డియో పల్మనరీ రిససిటేషన్పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటి తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, సి.పి.ఓ. డా. సురేందర్, డి.ఎం.ఓ. రాములు, బి.సి.,ఏస్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న,కోటాజీ, డి.ఎస్.ఓ. శ్రీరామ్,కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మి,డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ.లు, వివిధ శాకల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన బిజెపి నాయకులు ఆచారి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 31 న నిర్వహించే తన కుమారుడు భరత్ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. అనంతరం ఆమనగల్లు మండలం తోపాటు, పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, నాలుగు మండలాలకు కూడలి అయిన ఆమనగల్లు లో సబ్ రిజిస్టర్, ఎస్ టి ఓ, ఆర్ టి ఏ, కార్యాలాలను ఏర్పాటు చేసి ప్రజలు ఇబ్బందులు తొలగిం చాలని కోరారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరిం చారు. రేవంత్ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు అసిఫ్ అలీ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి ఆనంద్ పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది–ఆశా వర్కర్లు కలిసి ఇంటింటికి వెళ్ళి చిన్నారులకు పోలియో చుక్కల మందు వేస్తున్నారు : జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: పల్స్ పోలియో కార్యక్రమం రంగారెడ్డి జిల్లాలో విజయవంతం అయిందని,ఈనెల 12వ తేదిన ప్రారంభించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మిగిలిపోయిన చిన్నారులకు ఈనెల 13వ తేదిన పోలియో చుక్కలు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య ,ఆశా కార్యకర్తలు వేస్తున్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మంగళవారం రంగారెడ్డి జిల్లా క లెక్టర్ కార్యాలయంలో చిన్నారులకు ఆయన ప్రత్యేకంగా పల్స్ పోలియో చుక్కలను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 13వ ,14వ,15 తేదిల్లో కార్యకర్తలు మిగిలిపోయిన వారందరికి,ఇంటింటికి తిరికి చిన్నారులకు పోలియో చుక్కల మందును వేస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సుమారు జిల్లాలో వంద శాతం మేరకు చుక్కల మందును చిన్నారులకు వేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సుమారు వంద శాతం మేరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు,భవన నిర్మాణ ప్రాంతంలో ,ఇటుక భట్టీలు మొదలగు ఏరియాల్లో తిరిగి వైద్య ఆరోగ్య,ఆశా కార్యకర్తలందరుకల్సి, మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కల మందును వేస్తున్నట్లు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. లలితాదేవి తెలిపారు.

# కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల ఫెడరేషన్ సంతాపం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :

జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ పూర్వ అధ్యక్షులు, న్యూస్ సర్వీస్ సిండికేట్ మేనేజింగ్ డైరెక్టర్ మాజీ శాసనసభ్యులు కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. జర్నలిజంపై ఉన్న మక్కువతో 1980 దశకంలో న్యూస్ సర్వీస్ సింద ికేట్ను ప్రారంభించారు. చేవెళ్ల శాసన సభ్యునిగా వ్యవహరించారు. హైదరాబాద్ లోక్సభకు రెండుసార్లు పోటీ చేశారు. పత్రికా రంగానికి విశిష్ట సేవలు అందిం చిన లక్ష్మారెడ్డి కి నివాళులు. అయన కుటుంబానికి సానుభూతితెలిపారు బి బసవపున్నయ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): కడ్తాల్ మండల పరిధిలోని శ్రీలక్ష్మి వెంచర్ వద్ద గల కార్ మెకానిక్ షెడ్డు సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి 36యేండ్ల వ్యక్తి మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఈమేరకు ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన జల్కం శేఖర్ (36) సోమవారం మధ్యాహ్నం తన వ్యవసాయపొలం వద్ద పనులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తుండగా శ్రీలక్ష్మి వెంచర్ వద్ద గల కార్ మెకానిక్ షెడ్డు సమీపంలో అతను ప్రయాణిస్తున్న బైక్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో జల్కం శేఖర్ తీవ్ర రక్తగాయాలకు గురికాగా వెంటనే చికిత్స నిమిత్తం మహేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో అతన్ని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధృవీకరించారని సి.ఐ వివరించారు. ఈమేరకు మృతుడి సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు.

# అద్భుత నాట్యంతో అలరించిన చిన్నారి హితిక

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 13): అద్భుత్ మైన ఆహబావాలు, తన అభినయంతో చిన్నారి హితిక చేసిన నృత్యం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. దేవీ నవరాత్రుల సంద ర్భంగా మహతి ఆర్ట్ థియే టర్స్ ఆద్వర్యంలో నిర్వహిం చిన కూచిపూడి నృత్య ప్రదర్శనల్లో షాద్‌నగర్ పట్టణానికి చెందిన 8 వతరగతి విద్యార్థి హితిక పాల్గొని అలరించింది. బ్రహ్మాంజలి అనే గానంపై హితిక చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం హితిక ప్రబోదయ డ్యాన్స్, మ్యూజిక్ అకాడమీకి చెందిన రంజు ప్రవీణ వద్ద శిక్షణ తీసుకుంటుంది. చిన్నారి హితిక ఎన్నో వేదికలపై పలు మార్లు ప్రదర్శనలు ఇచ్చి అందరి మెప్పు పొందింది. కూచిపూడి నృత్య పోటీలలో పాల్గొన్న హితిక ప్రముఖ నాట్య గురువు సజని వల్లభనేని చేతుల మీదుగా ప్రశంశా పత్రంతో పాటుగా మెమొంటోను అందుకుంది.